



నన్నయ వర్శిటీలో నివాళి



కదిలింది ఎర్రదండు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధరను పెట్టుబడిపై 50 శాతం అదనంగా నిర్ణయిస్తూ చట్టం చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా జాతీయ కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, 60 ఏళ్ల పనిచేసి రిటైర్డ్ అయిన వారికి రూ.9 వేలు కనీస పెన్షన్ చెల్లించాలని పలు కార్మిక, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పది కేంద్ర కార్మిక సంఘాలు, పలు రైతు సంఘాలు సంయుక్తంగా ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం రాజమహేంద్రవరంలోని కోటిపల్లి బస్టాండు నుంచి కోటగుమ్మం సెంటర్ వరకూ ర్యాలీ చేశారు. అదానీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అన్ని ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టి.అరుణ్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. కొండలరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కె.జోజి, ఐఎఫ్‌టీయూ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సుందర్‌సింగ్, ఉపాధ్యక్షులు ఎస్ఎస్ మూర్తి, ఏఐటీయూసీ నాయకులు కె. రాంబాబు, తాటిపాక మధు, రైతు సంఘం కార్యదర్శి కె.జ్యోతిరాజు తదితరులు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరంలో ఓఎన్‌జీసీ ఉద్యోగుల వాక్‌థాన్

జై.. భీమ్



అంబేడ్కర్ చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి

రాజ్యాంగ దినోత్సవాన్ని ఊరూవాడా ఘనంగా నిర్వహించారు.. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి మంగళవారం నాటికి 75 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా చిన్నా పెద్దా అంతా రోడ్లపైకి వచ్చారు.. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ర్యాలీలు చేశారు.. జై భీమ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు..రాజ్యాంగం మన హక్కు అంటూ నినదించారు.. పలు చోట్ల అంబేడ్కర్ విగ్రహాలకు, ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు.. రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డులో ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో వాక్‌థాన్ నిర్వహించారు.. జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలు నాయకులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. - వివరాలు 8లో

సీతానగరం వ్యవసాయాధికారి
సూర్యరమేష్ సస్పెన్షన్



సీతానగరం,నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయాధికారి సూర్యరమేష్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ప్రశాంతి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.నియోజకవర్గంలోని కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాలకు చెందిన రైతులు ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ధాన్యాన్ని ఏ మిల్లుకైనా అమ్ముకునే అవకాశం ఉంది. అయితే స్థానికంగా ఉన్న మిల్లులకు మాత్రమే పంపాలని కలెక్టర్ చెప్పినట్టుగా మండల వ్యవసాయాధికారి పేరుతో సోషల్ మీడియాలో ప్రకటన వైరల్ అవుతుంది. ఈ సమాచారం మేరకు ఏవోను సస్పెండ్ చేశామని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

దేశ్ కా ప్రకృతి పరిరక్షణ అభియాన్ యాప్ ప్రారంభం

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిరక్షణ చర్యల్లో భాగంగా వైద్య సేవలందించే లక్ష్యంతో ఆయుష్ విభాగం ద్వారా దేశ్ కా ప్రకృతి పరిరక్షణ అభియాన్ యాప్ ప్రారంభించినట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.యాప్ ప్రారంభం సందర్భంగా తన ఛాంబర్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ఆరోగ్యాన్ని ఆయుర్వేద పద్ధతుల్లో నిర్వహించడం, ఆయా వ్యక్తులకు అనుగుణంగా ఆరోగ్య సూచనలు, ఆహార నియమాలు, మార్గదర్శకాలను అందించడం ఈ యాప్ లక్ష్యమన్నారు. జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కేసీహెచ్ రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి ఇంటికీ వైద్యసేవలందించే లక్ష్యంతో ప్రధాని మోదీ దీన్ని ప్రారంభించారని తెలిపారు.

జూనియర్ కళాశాలలపై
కలెక్టర్ సమీక్ష

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఇంటర్ త్రైమాసిక పరీక్షల ఫలితాలపై సమీక్షించారు.కళాశాలకు వస్తున్న విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కళాశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారు కళాశాలకు వచ్చేలా చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు గుర్తించి సబ్జెక్టుల వారీగా బోధించాలన్నారు. రాబోయే అర్ధసంవత్సర పరీక్షల్లో ఉత్తీర్ణత నూరుశాతం ఉండాలన్నారు. సమావేశంలో జిల్లా ఒకేషనల్ విద్య అధికారి జేవీఎస్ఎస్.సుబ్రహ్మణ్యం, ఆర్ఐవో ఎన్ఎస్‌వీఎల్ నరసింహం,18 జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

పట్టుకుంటే.. ఫైన్!



ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ వెంకటేశ్వర్లు (ఫైల్)

25 రోజులు.. సుమారు రూ.40 లక్షలు.. ఏంటిది రోజుకు లక్షపైనే ఉంది ఆదాయం అనుకుంటున్నారా.. ఇదేమిటో తెలుసా.. ప్రతి రోజూ జిల్లా పోలీసులు వాహనాలకు విధించే జరిమానా.. మీరు బండి వేసుకుని బయటకు వెళుతున్నారా.. ఏ నిబంధన పాటించకపోయినా మీ జేబు ఖాళీ అయిపోతుంది జాగ్రత్త.. ఎక్కడో ఒక చోట కేసులు రాసేస్తున్నారు.. మనకు అన్నీ ఉన్నాయిగా ఎవడ్రా మనల్ని ఆపేది అనుకుంటూ దర్జాగా వెళ్లినా చిక్కే.. ఎందుకంటే 30 నిబంధనలు బయటకు లాగుతున్నారు.. ఏదో ఒక దానిలో జరిమానా విధించేస్తున్నారు.. బండికి మిర్రర్ లేకపోయినా తప్పే.. తస్మాత్ జాగ్రత్త.. మీ వాహనానికి సకలం సిద్ధం చేసుకుని బయటకు వెళ్లండి.. లేకపోతే మీరు ఫైన్ కట్టిరావాల్సిందే..

25 రోజులు..రూ.40 లక్షలు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

మా బండి.. మా ఇష్టం.. హెల్మెట్ పెట్టుకోం.. తాగి నడుపుతాం.. పిల్లల చేత డ్రైవింగ్ చేయిస్తాం..ఎక్కడ పడితే అక్కడే వాహనాన్ని పార్కింగ్ చేస్తాం.. సీట్ బెల్ట్ పెట్టుకోం.. అంటే.. జరి మానాతో తాటతీస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పెద్ద పెద్ద శబ్దాలు చేస్తే సైలెన్సర్లను పీకేస్తామంటూ ప్రాక్టికల్‌గా చేసి చూపిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తనిఖీలు ముమ్మరం చేశామని ఎస్పీ నరసింహ కిషోర్ స్పష్టం చేశారు. జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎంతటి తీవ్ర మైన ఉల్లంఘన అయినా వెంటనే వదిలేయాలని నాయకులు హెచ్చరికలూ జారీ చేసేవాళ్లు. కూట మి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ విషయంలోనూ బరి తెగింపును సహించేది లేదని గట్టిగానే చెప్పింది.ఈ క్రమంలో పోలీసులకు స్వేచ్ఛగా పని చేసుకొనే సమయం చిక్కింది. దీంతో ట్రాఫిక్‌ని గాడిలో పెట్టే పనిని షురూ చేశారు. రోడ్లపై ఇష్టానుసారం డ్రైవింగ్ చేస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాళ్లపై దృష్టి సారించారు. ఎస్పీ నరసింహ కిషోర్ స్వీయ పర్యవేక్షణలో జిల్లాలో రోజూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ పలు కూడళ్లను ఎంపిక చేసుకుని ఎస్సై దగ్గర నుంచి డీఎస్పీ వరకూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. మరోవైపు వాహనదారులకు జరిమానాలు విధించి పట్టు బిగిస్తున్నారు.

ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి

కొన్నాళ్లుగా ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు.రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపడం,ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించడం చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించడం లేదని స్పష్టం చేస్తున్నారు. పట్టుబడిన వెంటనే చలానా విధించడం అక్కడికక్కడే దానిని కట్టించుకోవడం జరిగిపోతోంది. పోలీసులను చూసి వేరే దారిలో పారిపోయే ప్రయత్నం చేయడానికి వీలులేని చోట్లను ఎంచుకొని మరీ వాహన తనిఖీలు చేస్తున్నారు.సిగ్నల్స్ జంపింగ్, ఇష్టానుసారం డ్రైవింగ్ వంటి విషయాల్లో సీసీ కెమెరాల ఫుటేజీ సహాయంతో చలానా విధిస్తున్నారు. సదరు వాహనం పట్టుబడిన సమయంలో ఆ మొత్తాన్ని జమ చేసుకుంటున్నారు. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషను పరిధిలో ప్రతి రోజూ క్రమం తప్పకుండా వాహన తనిఖీలు నిర్వహించాలని, 30 అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని,ఏ ఒక్క విషయంలో ఉల్లంఘన జరిగినా కేసు నమోదు చేయాలని ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశించారు.నెంబరు ప్లేట్లు నిబంధనల ప్రకారం లేకపోవడం వంటి కేసుల్లో వాహనాన్ని సీజ్ చేస్తున్నా రు. డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో సదరు వాహన చోదకుడి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని ఆర్టీవోకు సిఫారసు చేస్తున్నారు.

- ఆపేస్తున్నారు..రాసేస్తున్నారు
- ఇప్పటికే 11 వేల చలానాలు
- నిరంతర వాహన తనిఖీలు
- 30 రకాల నిబంధనలు
- ఉల్లంఘిస్తే జరిమానాలు
- నెంబరు లేకుంటే బైక్ సీజ్
- తూర్పు పోలీసుల కొరడా
- నిబంధనలు పాటించాల్సిందే

25 రోజులు.. కేసులు ఇలా..

వ.స. ఉల్లంఘన	చలానాలు	జరిమానా(రూ.)
1. ఎల్ బోర్డు లేకపోవడం	6	600
2. నెంబరు లేకపోవడం	661	67,900
3. అధిక చార్జీ ఆటోలు	1	100
4. డ్రైవరు యూనిఫాం	103	10,500
5.ప్రయాణికులు ఎక్కువ	27	2,700
6. హెల్మెట్ పెట్టుకోకపోవడం	4,840	4,84,000
7. లేన్/లైన్ క్రాసింగ్	26	2,600
8. సిగ్నల్స్ వద్ద అల్లరి	1667	1,68,300
9. పత్రాలు చూపకపోవడం	8	800
10. మిర్రర్లు లేకపోవడం	1	100
11. లైట్లు సరిగా లేకపోవడం	1	100
12. లైట్లు లేకుండా డ్రైవింగ్	11	1100
13. తనిఖీ అధికారులతో గొడవ	324	1,62,000
14. మైనర్లకు వాహనాలివ్వడం	103	1,03,000
15. డ్రైవింగ్ లైసెన్సు లేని వాళ్ల	870	4,35,000
16. వయసు లేకుండా డ్రైవింగ్	229	1,14,500
17. అధిక వేగం	49	19,600
18. ప్రమాదకరంగా డ్రైవింగ్	529	5,26,000
19. మానసికంగా సరిలేని డ్రైవింగ్	5	1,000
20. కండీషన్‌లేని వాహనం	3	3,000
21. ఇన్సూరెన్స్ లేకపోవడం	144	1,44,000
22. సిగ్నల్స్ పాటించకపోవడం	1	100
23. సీటు బెల్టు పెట్టుకోకపోవడం	2	200
24. సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్	381	3,81,000
25. పరిమితికి మించి ప్రయాణం	10	10,000
26. సిగ్నల్ జంపింగ్	102	1,02,000
27. శబ్దాలు, వాయు కాలుష్యం	108	1,08,000
28. రాంగ్/డేంజరస్ పార్కింగ్	747	7,47,000
29. రిజిస్ట్రేషను/ఫిట్‌నెస్ లేకపోవడం	2	4,000
30. డేంజరస్ డ్రైవింగ్	20	2,600
31. డ్రంకెన్ డ్రైవ్	87	4,50,000
మొత్తం	11,065	40,51,800

25 రోజుల్లో 11 వేల చలానాలు

ఒక్క నవంబరు నెలలో 11,065 మందిపై కేసులు నమోదు చేసి రూ.40 లక్షల జరిమానా వసూలు చేశారు. డ్రంకెన్ డ్రైవ్ వంటి కొన్ని రకాల కేసులను తప్పనిసరిగా కోర్టుకు పంపించాల్సి ఉంటుంది. దానిపై ప్రత్యేక చొరవ చూపు తున్నారు. మంగళవారం(26న) ఒక్క రోజునే రాజమహేంద్ర వరంలో 34 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు పెట్టగా.. ఫస్ట్ స్పెషల్ జ్యుడీషి యల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.జదీశ్వరి రూ.5 వేల చొప్పున జరిమానా విధించారు. ఈ ఏడాదిలో 342 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా 319 మందికి కోర్టు జరిమానా విధించింది. 23 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మొత్తం కేసుల్లో జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో సుమారు 80 శాతం వరకూ ఉన్నాయి.

షేర్ మార్కెట్లోకి



కార్పొరేషన్

స్వయం సమృద్ధి సాధించాలనే ఆలోచన

- రాష్ట్రంలోనే తొలిసారి ప్రయత్నం
- గ్రీన్‌బాండ్ పేరుతో ప్రజల వద్దకు
- రూ.45 కోట్ల సేకరణ లక్ష్యం
- సౌర విద్యుదుత్పత్తి ప్లాంట్
- కమిషనర్ కేతన్‌గార్గ్ వెల్లడి

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కొత్త రికార్డును సాధించబోతుంది. ప్రజల నుంచి నిధులు సమీకరించి స్వయం సమృద్ధి సాధించాలనే ఆలోచనతో షేర్ మార్కెట్‌లోకి అడుగుపెడుతుంది. భారీ పరిశ్రమలకు నిధులు సమీకరించే తరహాలో నగరపాలక సంస్థ రాజమహేంద్రవరం నుంచి వాటాలు సమీకరించి వృద్ధి సాధించాలని రాష్ట్రంలోనే తొలిసారిగా వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించిన వివరాలను కమిషనర్ కేతన్ గార్గ్ వివరించారు. ప్రజల నుంచి నిధులు సమీకరించి ముంబై స్టాక్ ఎక్స్ఛేంజీ ద్వారా గ్రీన్ బాండ్లు విక్రయిస్తారు. సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తికి గ్రీన్ బాండ్ల పేరిట ప్రజల నుంచి రూ.45 కోట్ల నిధులు సేకరిస్తున్నట్టు తెలిపారు. నిధుల సమీకరణలో భాగంగా ఫండ్ మేనేజర్‌గా విశాఖపట్నానికి చెందిన అనురాగ్ అసోసియేట్‌ను నియమించినట్టు తెలిపారు. గ్రీన్ బాండ్ల ద్వారా సేకరించిన నిధులు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టి నగరపాలక సంస్థ స్వయం సమృద్ధి సాధిస్తుందన్నారు. నిధులతో 5 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి ప్లాంటును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం వల్ల ఇంధన వనరుల ఆదాతో పాటు కేంద్రం నుంచి 13 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. ఉత్పత్తి చేసిన విద్యుత్ నగరపాలక సంస్థ అవసరాలకు వినియోగించడంతో పాటు ఇతర అవసరాలకు వినియోగించడం వల్ల చార్జీలు ఆదా అవుతాయని చెప్పారు. ఎస్టీపీ ద్వారా విడుదలయ్యే నీటిని శుద్ధి చేసి పైపులైన్ల ద్వారా ఓఎన్జీసీ, గెయిల్, ఆర్టీసీ రైల్వే తదితర శాఖలకు సరఫరా చేసి ఆదాయాన్ని సాధిస్తామన్నారు. నగర పరిధిలో రోజుకు 120 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని ఇలా సేకరించే చెత్తను వేరు చేసి సీఎన్జీ తరహా రూ.100 కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంటును లూథర్ గిరి ఎస్టీపీ వద్ద ఏర్పాటు చేసి ఉత్పత్తి చేసిన బయోగ్యాస్‌ను కార్పొరేషన్ వాహనాలకు వినియోగిస్తామన్నారు.ఈ మేరకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్‌తో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఇప్పటికే స్వమృద్ధిలో భాగంగా క్వారీ సెంటర్‌లో ఐవోసీఎల్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేస్తున్నామన్నారు.





గల్ఫ్ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపై అవగాహన సభ.. మాట్లాడుతున్న ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రాంట్స్ ప్రతినిధి రవికుమార్

రిజిస్టర్డ్ ఏజెంట్ల ద్వారానే విదేశాలకు వెళ్లాలి

ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రాంట్స్ ప్రతినిధి రవికుమార్

కొవ్వూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గల్ఫ్ దేశాల్లో ఉద్యోగ, ఉపాధికై రిజిష్టర్డ్ ఏజెంట్ల ద్వారా మాత్రమే వెళ్లాలని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రాంట్స్ ప్రతినిధులు ఎ.రవికుమార్, ఆర్.కృష్ణకుమార్ అన్నారు. విదేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్లి మోసపోతున్న వారిని అప్రమత్తం చేయ డానికి కొవ్వూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మంగళవారం ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రాంట్స్ మిని స్ట్రీ ఆఫ్ ఎక్స్‌ట్రనల్ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వ హించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. టూరిస్టు వీసాపై విదేశాలకు వెళ్లి అక్కడ ఉద్యోగాల్లో చేరడం చట్టరీత్యా నేరమన్నారు. టూరిస్టు వీసా, వర్కు వీసాకు గల తేడాలను వివరించారు. రిజిష్టర్డ్ (లైసెన్సు కలిగిన) ఏజెంటు ద్వారా విదేశాలకు ఉద్యోగాలపై వెళ్లేవారికి విశాఖ, విజయవాడ, కాకినాడల్లో పీడీఓటీ (ప్రీ డిపార్చర్ ఒరియంటేషన్) శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉభయగోదావరి జిల్లాల్లోనే ఎక్కువ కేసులు నమోదవుతున్నాయన్నారు. 2023లో 200 గ్రీవెన్స్ ఉండగా సుమారు 180 ఫిర్యాదులను పరిష్కరించామని ఇంకనూ 23 గ్రీవెన్సు మాత్రమే ఉన్నాయన్నారు. విదేశాలకు వెళ్లే వారికి ప్రభుత్వం ప్రవాస భారతి బీమా యోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. విదేశాలకు వెళ్లే వారు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఈఎంఐజీఆర్ఏటీఈ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో విదేశాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు, లైసెన్సుడ్ ఏజెంట్లు వివరాలు పొందుపర్చడం జరుగుతుందన్నారు. వెబ్‌సైట్‌లో చూసుకుని భద్రత, రక్షణ చూసుకున్న తరువాత విదేశాలకు వెళ్లాలన్నారు. విదేశాలకు వెళ్లి మోసపోయి ఎవరైనా ఇబ్బందులు పడుతుంటే టోల్ ఫ్రీ నంబరు 1800 113090, ప్రవాస భారతి సహాయత కేంద్రం 01126885021, 04027772557 నెంబర్లకు ఫిర్యాదు చేయాలనారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్, పట్టణ సీఐలు పి.విశ్వం, కె.విజయ్‌బాబు, సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నారు.



కొబ్బరి పువ్వు.. రుచే వేరు!



ఐపీఎల్‌లో గోగన్నమఠం కుర్రోడు

రూ.30 లక్షల రేటు పలికిన సత్యనారాయణరాజు

కాకినాడలోనూ హర్షాతిరేకాలు - 6లో



ధర్మయాత్రలో భాగంగా శృంగేరి జగద్గురువు విధుశేఖర భారతి మహాస్వామి మంగళవారం రాజమహేంద్రవరం విచ్చేశారు. గోదావరి గట్టున ఉన్న శ్రీ శృంగేరి శంకర మఠానికి చేరుకుని భక్తులకు దర్శనమిచ్చారు. ఆయన మరో మూడు రోజులు ఇక్కడే ఉంటారు.



కొబ్బరి పువ్వు.. రుచే వేరు!

పోషకాలు మెండు

షుగర్, క్యాన్సర్ రాకుండా దూరం చేసే కోకోనట్ ఫ్లవర్

కొబ్బరిలో ప్రతి వస్తువు మనకు ఉపయోగమే. కొబ్బరిలో ఆరోగ్యవంతమైన పోషకాలు ఉంటాయి. ఇందులో కొబ్బరి పువ్వు ఒకటి. గుండ్రంగా తెల్లగా గుడ్డు ఆకారంలో కనిపించే ఈ కొబ్బరి పువ్వును ఒకసారి రుచి చూస్తే మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది. అందంగా కనిపించే ఈ కొబ్బరి పువ్వుకు అంతే విలువా ఉంది. వీటిని కొబ్బరిపూలు, కొబ్బరి గుడ్లు అని పిలుస్తారు. అరుదుగా లభించే ఈ కొబ్బరి పూలను ఈ ప్రాంతం ప్రజలే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారూ కొబ్బరి పూలను కొనుగోలు చేసుకుని తింటుంటారు. దేవుడికి సమర్పించే కొబ్బరికాయ కొట్టినప్పుడు కొబ్బరిచెక్కలో ఈ పువ్వు వస్తే చాలా అదృష్టంగా భావించడం తెలిసిందే.

(ఆంధ్రజ్యోతి-అంబాజీపేట)

కోనసీమ ప్రాంతంలో రైతులు నీటికాయ వ్యాపారులు దింపి తీసిన కొబ్బరికాయలను పెద్ద పెద్ద రాశులుగా పోసి సరైన గిట్టుబాటు ధర వచ్చినప్పుడు వాటిని అమ్మడం సర్వసాధారణం. ఇలా పచ్చికాయలను నాలుగు నెలలపాటు ఉంచితే ఆరు బయట, కొబ్బరి ఆకులు కప్పి ఉంచితే వాటి రంగు మారి ముక్కుడు కాయలుగా మారుతాయి. ఈ కాయలు ఎక్కువకాలం నిల్వఉంటే బయట వాతావరణంలో ఉన్న తేమ శాతాన్ని వర్షపు నీటిని పీల్చుకుని మొక్కలు మొలిచి కొబ్బరికాయల్లో పూలు అభివృద్ధి చెందుతాయి. కొబ్బరికాయలకు తేమశాతం ఎక్కువగా లభించినప్పుడు ప్రకృతిపరంగా జరిగే ప్రక్రియ వల్ల కాయల లోపల తెల్లని అంకురం మొలుస్తుంది. ఇది క్రమంగా పెరిగి పెద్దదై పువ్వుగా మారి కాయల లోపల పెరుగుతూ లోపల ఉన్న నీటిని పీల్చుకుంటూ కాయ లోపలున్న ఖాళీ ప్రదేశాన్ని ఆక్రమిస్తుంది. ఈ పువ్వులను యాపిల్ లేదా హస్టోరియం అనే శాస్త్రీయ నామంతో పిలుస్తారు. ఈ కొబ్బరి పూలు కొబ్బరినీటిలో ఉండే పోషక విలువల్ని గ్రహిస్తూ ఎంజైమ్స్ సహాయంతో లోపల ఉండే కొబ్బరి మందాన్ని తగ్గిస్తూ పూర్తి పోషక పదార్థాలతో పూలు తయారువుతాయి.

పోషకాలు మెండు..

ఈ పువ్వులో ఒమెగా 3 ప్లాటీ ఆమ్లాలు, ఒమెగా 6 ప్లాటీ ఆమ్లాలు మెండుగా ఉంటాయి. విటమిన్-సి, విటమిన్- ఎ, ఐరన్, కాపర్, పోటాషియం, కాల్షియం మొదలైనవి ప్రతిరోజూ ఈ కొబ్బరి పువ్వు తినడం వల్ల శరీరానికి కావాల్సిన ఖనిజ లవణాలు అందుతాయి. ఫైబర్ ఎక్కువగా ఉండడంతో జీర్ణశక్తిని పెంచి మలబద్ధకాన్ని నివారిస్తుంది. చిన్న పిల్లలకు, చదువుకునే వారికి జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఒత్తిడితో కూడా నిరుద్యోగులు మంచి ఆహారం, ఈ కొబ్బరి పువ్వులను తినడం శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. షుగర్ ఉన్నవారు ప్రతిరోజు తీసుకోవడం వల్ల షుగర్ కంట్రోల్ చేస్తుంది. థైరాయిడ్ ఉన్నవారికి మంచి మందుగా ఉపయోగపడుతుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేసి క్యాన్సర్ రాకుండా దోహదం చేస్తుంది. మృతకణాలను నాశనం చేసి చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. జుట్టు కుదుళ్లకు పోషకాలు అంది జుట్టు రాలడాన్ని అరికట్టి, పొడవుగా పెరగడానికి దోహదపడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ వృద్ధి చెంది ఎల్లప్పుడూ గుండెను ఆరోగ్యంగా ఉండేలా దోహదం చేస్తుంది. ఈ పువ్వు తినడం ద్వారా ఇంకా అనేక ఉపయోగాలు ఉన్నాయి. ప్రతిరోజూ తినడంతో కిడ్నీలను శుభ్రపరిచి రాళ్లు ఏర్పడకుండా చేస్తుంది.

ఇతర ప్రాంతాలకు ఎగుమతి...

అంబాజీపేట పరిసర ప్రాంతాల్లోని వ్యాపారులు ఈ కొబ్బరి పువ్వులను ఆర్డర్లు బట్టి అందిస్తారు. వీటి తెల్లవారుజామున రైతుల నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తారు. ఇవి ఎక్కువ రోజులు నిల్వ ఉండవు. దీంతో వ్యాపారులు అవసరాలకు అనుగుణంగా ఆయా రైతులకు ఆర్డర్లు అందిస్తారు. హైదరాబాద్, కాకినాడ, అమలాపురం, తాడేపల్లిగూడెం, భీమవరం, తణుకు, విజయవాడ, నిడదవోలు తదితర ప్రాంతాలకు వీటిని ఎగుమతులు చేస్తారు. కొబ్బరి పువ్వులు సైజలను బట్టి ధర నిర్ణయిస్తారు. రైతుల వద్ద కొబ్బరి పువ్వు రూ.2 నుంచి రూ.5 వరకు కొనుగోలు చేస్తారు. వాటిని స్థానిక వ్యాపారులు మార్కెట్‌లో రూ.10 నుంచి 15 వరకు విక్రయిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో అయితే రూ.25పైబడే విక్రయిస్తున్నారు.



పోషకాలు అధికం..

కొబ్బరి పువ్వులో 66 శాతం కార్బోహైడ్రేట్లు, 64 శాతం సాల్యుబుల్ షుగర్స్ ఉంటాయి. ఫైబర్‌తోపాటు మినరల్స్ న్యూటియెంట్లు, యాంటీ బయాటిక్స్ ఉంటాయి. ఆరోగ్యకరంగా ఉండేందుకు ఈ కొబ్బరి పువ్వులు తినడం మంచిదే. పోషకాలు కలిగిన ఈ కొబ్బరి పువ్వును తినడం ద్వారా కొన్ని వ్యాధులు దూరం అవుతాయి. **- డాక్టర్ ఎన్‌బీవీ చలపతిరావు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్ర అధిపతి, అంబాజీపేట**



ప్రస్తుతం మంచి డిమాండ్ ఉంది..

సీజనల్‌గా దొరికే కొబ్బరి పువ్వులకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉంది. ఇతర ప్రాంతాల నుంచి ఆర్డర్లు రావడంతో ఎగుమతి చేస్తున్నాం. అలాగే ఈ ప్రాంతంలో వీటిపై ఇష్టంగా ఉన్నవారు కొనుగోలు చేసుకుని తీసుకుని వెళుతున్నారు. గతంలో ఈ కొబ్బరి గుడ్లను ఉచితంగా అందించేవాళ్లం. అయితే ప్రస్తుతం వీటికి డిమాండు ఎక్కువగా ఉండడంతో ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయాలు చేపడుతున్నాం.

- సుదాబత్తుల వెంకటరామకృష్ణ, వ్యాపారి, అంబాజీపేట

ఐపీఎల్‌లో గోగన్నమఠం కుర్రోడు

రూ.30 లక్షల రేటు పలికిన సత్యనారాయణరాజు.. అంతటా హర్షాతిరేకాలు



సత్యనారాయణరాజు

ఐపీఎల్‌కు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఏ చిన్న అప్‌డేట్ వచ్చినా అది క్రీడాభిమానులకు అది పండగలాంటిదే. అందులోనూ ఐపీఎల్ సీజన్‌లో ఎవరు ఏ జట్టు తరఫున ఆడతారోనన్నది తీవ్ర ఉత్కంఠ కలిగించే అంశం. అలాంటిది మన కోనసీమ కుర్రాడొకడు ఐపీఎల్‌కు ఎంపికవడం ఎంత పెద్ద విషయం మరి. మామిడికుదురు మండలం గోగన్నమఠం గ్రామానికి చెందిన పెన్మెత్స వెంకట సత్యనారాయణరాజు ఐపీఎల్ వేలంలో రూ.30 లక్షల పలికి ముంబై ఇండియన్స్‌లో చోటు సంపాదించేశాడు. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని క్రికెట్ అభిమానులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ గోదావరి జిల్లా కుర్రాడి ఆట కోసం అంతా ఎదురుచూస్తున్నారు.

కాకినాడఅర్బన్/మామిడికుదురు,నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆ సోదరులిద్దరికీ చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే పిచ్చి. ఎలాగైనా సరే ఆటలో అదరగొట్టాలన్నదే వారి టార్గెట్. అందుకు అనుగుణంగా తల్లిదండ్రుల ప్రోత్సాహం, శిక్షకుల సహకారం క్రికెట్‌లో వారు రాణించేందుకు తోడ్పడ్డాయి. ఐపీఎల్ వేలంలో రూ.30 లక్షలు దక్కించుకుని ముంబై ఇండియన్స్‌లో చోటు సంపాదించిన ఆటగాడు పెన్మెత్స వెంకట సత్యనారాయణరాజు ఈ సోదరుల్లో ఒకరు. అతనితోపాటు సోదరుడు పాండురంగరాజు క్రికెట్‌లోనే రాణిస్తున్నాడు. పలు రంజీ ట్రోఫీల్లోనూ ఇతనూ పాల్గొన్నాడు. ఐపీఎల్‌లో చోటు సంపాదించుకున్న వెంకట సత్యనారాయణరాజు తండ్రి పెన్మత్స రమేష్‌రాజు స్వగ్రామం అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం గోగన్నమఠం. దాంతో సత్యనారాయణరాజు ప్రాథమిక విద్యాభ్యాసం స్థానికంగానే ఓ ప్రైవేటు స్కూలులో జరిగింది. తదనంతరం కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. తమ పిల్లల అభీష్టం మేరకు పదో ఏట నుంచే అన్నదమ్ములకు రమేష్‌రాజు క్రికెట్‌లో శిక్షణ ఇప్పించారు. అక్కడ క్రికెట్‌లో ఓనమాలు నేర్చుకుని తమ ప్రస్థానాన్ని మళ్లీ కోనసీమ నుంచి ప్రారంభించారు. అంబాజీపేటలోని క్రికెట్ సబ్‌సెంటర్‌లో ఈ సోదరులు మూడు సంవత్సరాలు శిక్షణ తీసుకున్నారు. తర్వాత ఉద్యోగరీత్యా రమేష్‌రాజు కాకినాడలో స్థిరపడడంతో కాకినాడలోని జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెంటర్‌లో వీరిద్దరూ శిక్షణ పొంది రాటుదేలారు. అక్కడి నుంచి అండర్-14 నుంచి అండర్-19 వరకు జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రికెట్ పోటీల్లోను, అండర్-23 నుంచి అండర్-25 వరకు రాష్ట్రస్థాయి పోటీల్లోను, ఆంధ్రా రంజీ ట్రోఫీల్లో పాల్గొని వీరు ప్రతిభ కనబరిచారు. ఇక ఇంటర్ వరకు ఆదిత్యలో చదివిన సత్యనారాయణ రాజు ఎస్ఆర్ఎంలో ఎంబీఏ పూర్తిచేశారు. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న ధ్యేయంతో ఉండగా, ఆంధ్రా ప్రీమియర్ లీగ్‌లో గోదావరి టైటాన్స్ తరఫున పాల్గొని ఇప్పుడు ఏకంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ ముంబై జట్టుకు ఎంపికయ్యాడు. గతంలో తన వద్ద శిక్షణ తీసుకుని జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వడంపై ఏసీఏ కోచ్ మట్టా సత్తిబాబు ఆనందం వ్యక్తం చేశారు. అటు డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న రాజు తమ్ముడు పాండురంగరాజు కూడా క్రికెట్‌లో మరింత రాణించాలనుకుంటున్నాడు. ఇటు ఫాస్ట్‌బౌలర్‌గా సత్యనారాయణరాజు ఆట కాకినాడ క్రికెట్ అభిమానులకు సుపరిచితమే. ఐపీఎల్ వేలం పాటలో గోగన్నమఠం గ్రామానికి చెందిన సత్యనారాయణరాజును ముంబై ఇండియన్స్ దక్కించుకోవడంతో స్వగ్రామంలోను, ఇటు కాకినాడ నగరం లోనూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన రాజుకు అభినందనలు తెలియజేస్తున్నారు. కాగా తమ కుమారులను ఎంతగానో ప్రోత్సహించిన క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ, రహీంలకు ఈ సందర్భంగా తండ్రి రమేష్‌రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.



తల్లిదండ్రులతో సోదరులు



ఏసీఏ కోచ్ సత్తిబాబుతో సత్యనారాయణరాజు (ఫైల్)

కొంగలు ముసిరేను..

కాకినాడ జిల్లా గవరపేట వద్ద ప్రస్తుతం వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి.. అలా కోతలు పూర్తవుతున్నాయో లేదో ఇలా వందలాదిగా కొంగలు వచ్చి సందడి చేస్తున్నాయి.. ఈ సుందర దృశ్యాలు చూపరులకు కనువిందు చేస్తున్నాయి.





ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయగోపురాన్ని తాకిన సూర్యకిరణాల దృశ్యాలు

సుదర్శన చక్రంపై సూర్యకిరణాలు

ఆత్రేయపురం, నవంబరు26(ఆంధ్రజ్యోతి): భానుడు ప్రకాశిస్తున్న వేళ సుదర్శన చక్రంపై సూర్యకిరణాలు ప్రతిబింబించిన దృశ్యాలు అపురూపం. డాక్టర్‌బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ రాజగోపురంపై మంగళవారం భానుడు ఉదయిస్తున్న వేళల్లో గోపురం సుదర్శన చక్రంపై సూర్యకిరణాలు పడుతున్న దృశ్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ దృశ్యాలు భక్తులు సెల్‌ఫోన్లలో బంధించారు.

వైభవంగా లక్ష దీపోత్సవం

- తరలివచ్చిన అశేష భక్తజనం

ఆత్రేయపురం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలిలో మంగళవారం రాత్రి లక్ష దీపోత్సవ కమిటీ ఆధ్వర్యంలో లక్షదీపోత్సవం వైభవంగా నిర్వహించారు. జగన్మోహిని కేశవస్వామి, ఉమాకమండలేశ్వరస్వామి ఆలయాలకు అభిముఖంగా వరుస దీపాలతో అలంకరణ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉమాకండలేశ్వరస్వామికి రుద్రాభిషేకం, జగన్మోహిని కేశవస్వామికి పుష్పాభిషేకం నిర్వహించారు. ఆయా ఆలయాలకు అభిముఖంగా వరుస దీపాలతో అలంకరించారు. వివిధ రంగుల దీపాలతో దేవత స్వరూపాల దీపాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తులు హరిహరనామం జపిస్తూ దీపాలను వెలిగించారు. శివుడు, కృష్ణుడు, కేశవస్వామి, తదితర రూపాలతో దీపాలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అశేషభక్తజనం భక్తిశ్రద్ధలతో లక్షదీపోత్సవంలో పాల్గొని తన్మయత్వం పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



ర్యాలి జగన్మోహిని కేశవస్వామి- ఉమాకమండలేశ్వరస్వామి ఆలయాల వద్ద లక్షదీపోత్సవం దృశ్యాలు

వైభవంగా కార్తీక దీపారాధన

- ఉష్ట్ర వాహనంపై స్వామివారి నగరోత్సవం
- ఉర్రూతలూగించిన జబర్దస్త్ కళాకారులు



ఉష్ట్రవాహనంపై ఊరేగుతున్న ప్రసన్నాంజనేయుడు

ద్రాక్షారామ, నవంబరు26(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామలో 61వ కార్తీకదీపారాధన మహోత్సవం మంగళవారం వైభవోపేతంగా జరిగింది. ఉదయం 6 గంటలకు జుత్తుక చిన్న ఆధ్వర్యంలో ప్రసన్నాంజనేయస్వామికి వేదమంత్రాలతో లక్షతులసి పూజ, తమలపాకుల పూజ జరిపారు. స్వామివారిని పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. లక్షతులసి పూజలో పుణ్యదంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

ఉష్ట్రవాహనంపై నగరోత్సవం

అనంతరం మధ్యాహ్నం ప్రసన్నాంజేయస్వామి వారికి పుష్పాలంకృతమైన ఉష్ట్ర వాహనంపై మేళతాళాలు, మంగళవాయిద్యాలతో నగరోత్సవం జరిగింది. నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ నగరోత్సవం ప్రారంభించారు. ఉష్ట్రవాహనంపై ప్రసన్నాంజనేయస్వామి ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 4నుంచి 5గంటల వరకు అక్కిరెడ్డి అబ్బు బృందంచే భజన కాలక్షేపం జరిపారు.

జ్యోతిప్రజ్వలన చేసిన ఎమ్మెల్సీ తోట

సాయంత్రం 5.24 గంటలకు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, సూర్యకుమారి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్తీక దీపారాధన ప్రారంభించారు. అఖండ దీపాన్ని తోట దంపతులు వెలిగించారు. అంతకుముందు ప్రసన్నాంజనేయస్వామికి పూజలు జరిపారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ప్రారంభించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కార్తీకదీపారాధన మహోత్సవంలో యాంకర్ నందిని వ్యాఖ్యానంతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన ఆకట్టుకుంది. శుభమ్ ఈవెంట్స్‌చే నిర్వహించిన సినీ సంగీత విభావరిలో గాయనీగాయకులు శ్రీలలిత, సత్య, సిద్దూరాక్‌స్టార్ ఆలపించిన సినీగేయాలు అలరించాయి. జబర్దస్త్ కళాకారులు రైజింగ్‌రాజు, రాజమౌళి, హరిత, దొరబాబులచే హాస్యసన్నివేశాల ప్రదర్శనలు హాస్యపు జల్లు కురిపించాయి. ప్రేక్షకులు ఆసక్తిగా తిలకించారు. రాత్రి 12 గంటలకు ఉమాశ్రీ కళానికేతన్‌చే కళాకారులు ప్రదర్శించిన రామాంజనేయ యుద్ధం వార్‌సీను, రాజనర్తకి నాటకం రంగస్థలనాటక ప్రియులు ఆసక్తితో తిలకించారు.

బాణసంచా మెరుపులు

కార్యక్రమంలో భాగంగా రాత్రి 10 గంటలకు ఆంజనేయ ఫైర్‌వర్క్సు దవులూరి శ్రీనివాస్‌చే బాణా సంచా వినియోగం విశేషంగా అలరించింది. వివిధరకాల బాణాసంచా మెరుపులను వీక్షకులను మైమరిపించాయి. రామచంద్రపురం డీఎస్పీ రామకృష్ణ పర్యవేక్షణలో సీఐ దొరైరాజు పలువురు ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



సినీ గీతాలు ఆలపిస్తున్న గాయకురాలు శ్రీలలిత



ప్రసన్నాంజనేయుడికి పూజలు చేస్తున్న మంత్రి సుభాష్



దీపారాధన ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

సైన్సు మ్యూజియంను సందర్శించిన ఏపీ క్రాఫ్ట్ మెంబర్స్ సెక్రటరీ

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): బొమ్మూరులో నూతనంగా నిర్మించిన సైన్సు సెంటర్‌ను మంగళవారం ఏపీ కాస్ట్ మెంబర్ సెక్రటరీ చలపతిరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్సు మ్యూజియం పెండింగ్‌లో ఉన్న పనులన్నీ త్వరగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు చేయడానికి ఇక్కడ అవకాశం కల్పిస్తామన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజానీకం సైన్సు మ్యూజియంను సందర్శించి ఉత్సాహంగా వినోదభరితంగా గడపవచ్చని అందుకు తగిన సౌకర్యాలు ఉన్నాయని ప్రాజెక్టు కోఆర్డినేటర్ మేకా సుసత్యరేఖ తెలిపారు. కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ కోమలి, కీర్తి, ఫీల్డ్ ఆఫీసర్ దుర్గయ్య, టెక్నిషియన్ అజయ్ పాల్గొన్నారు.

అంతర్వేది మినీ ఫిషింగ్ హార్బర్‌లో కోనం చేపలు

- కార్తీకమాసంతో ధరలేక మత్స్యకారులు డీలా

అంతర్వేది, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కోనసీమ అంబేడ్కర్ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది మినీ ఫిషింగ్ హార్బర్‌లో కోనం చేపలు అధిక సంఖ్యలో లభ్యమయ్యాయి. మత్స్యకారులు పంటపండిన కార్తీక మాసం కావడంతో సరైన గిరాకీ లేకుండాపోయింది. దీంతో కోనం చేపలకు సరైన ధర లేకపోవడంతో మత్స్యకారులు తక్కువ ధరకే విక్రయించారు. గతంలో కిలో రూ.600 నుంచి 700వరకు ఉండేది. ప్రస్తుతం రూ.450కిలో కోనం చేపలు అమ్ముడు పోతున్నాయి. ఈ సీజన్లో ఈ కోనం చేపలు అధికంగా మత్స్యకారుల వలలో చిక్కుతున్నాయని వారు చెబుతున్నారు.



రత్నగిరిపై కొనసాగిన రద్దీ



ప్రధాన ఆలయం వెలుపల దర్శనం కోసం వేచివున్న భక్తులు

అన్నవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుని సన్నిధిలో కార్తీకమాస రద్దీ మంగళవారం కూడా కొనసాగింది. బహుళ ఏకాదశి సందర్భంగా 5,996 వ్రతాలు జరగ్గా వివిధ విభాగాల ద్వారా సుమారు రూ.66 లక్షల ఆదాయం వచ్చిందని అధికారులు వెల్లడించారు. కార్తీకమాసం మరో నాలుగు రోజుల్లో ముగియనుంది. వ్రతాలు మంగళవారం 1.28 లక్షలకు చేరుకోగా కార్తీకం ముగిసేనాటికి మరో 12 వేలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు.

ఉప్పాడ తీరంలో అలజడి



ఉప్పాడ వద్ద సముద్రంలో ఎగసిపడుతున్న అలలు

కొత్తపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. సముద్ర నీటిమట్టం పెరగడంతో అలలు ఉవ్వెత్తున ఎగసి ఉప్పాడ-కాకినాడ బీచ్‌రోడ్డును తాకుతున్నాయి. ఉప్పాడ-అమీనబాద్‌లో నిర్మాణంలో ఉన్న మినీ హార్బర్ ప్రాంతంలో సముద్రం లోపలికి నిర్మించిన గోడలపై నుంచి రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం నుంచి ఆకాశంలో మబ్బులు ఆవరించాయి. సాయంత్రమయ్యేసరికి గాలుల తీవ్రత పెరిగింది. ఆకాశంలో మబ్బులు, ఈదురు గాలుల తీవ్రతను అంచనా వేసుకున్న మత్స్యకారులు వేట సామగ్రిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

సేవల్లో ప్రథమం





నిర్వహణలో చింతూరు సీహెచ్‌సీకి రాష్ట్రంలో మొదటి స్థానం వరించిన కాయకల్ప అవార్డు రూ.5 లక్షల రివార్డు కూడా...

చింతూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాయకల్ప ప్రోగ్రాం మార్గదర్శకాలు పాటించడంలో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. కేంద్ర ప్రభుత్వం 2015 మే 15న ప్రవేశపెట్టిన కాయకల్ప ప్రోగ్రామ్‌ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఆసుపత్రుల నిర్వహణలో నూతనోత్తేజం నింపడమే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం. కేంద్ర, రాష్ట్ర వైద్య నిపుణుల బృందం నిర్దేశిత కాలంలో ఆసుపత్రులను సందర్శించి పనితీరును అనుసరించి అవార్డులు, రివార్డులు ప్రకటిస్తుంది. 2023-24లో రాష్ట్రంలోని 173 సామాజిక ఆరోగ్య కేంద్రాలకు నిర్వహించింది. రోగుల సంతృప్తి, మెరుగైన వైద్య సేవలు, పారిశుధ్యం అంశాల్లో చింతూరు సీహెచ్‌సీ 97.86 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచినట్టు రాష్ట్ర పభుత్వం మంగళవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రోత్సాహంగా రూ.5 లక్షల రివార్డును ప్రకటించింది. అవార్డు దక్కించుకున్న చింతూరు సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంవీ కోటిరెడ్డిని సహచర వైద్యులు అభినందించారు.



సూపరింటెండెంట్ కోటిరెడ్డికి అభినందనలు తెలుపుతున్న సహచర వైద్యులు

భర్త రిటైర్మెంట్ సొమ్ము కోసం

భార్యల గొడవ

రెండో భార్య ఇంటి ముందు మొదటి భార్య నిరసన



రెండో భార్య ఇంటి ముందు ఆందోళనకు దిగిన మొదటి భార్య, పిల్లలు

గొల్లప్రోలు రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భర్త రిటైర్మెంట్ సొమ్ము కోసం ఇద్దరు భార్యల మధ్య గొడవ జరిగింది. రెండో భార్య ఇంటి ఎదుట మొదటి భార్య ప్లిలలతో కలిసి నిరసనకు దిగిన సంఘటన కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలులో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... బత్తిన అప్పారావు అనే వ్యక్తి చేబ్రోలు లో సెరికల్చర్ కార్యాలయంలో ఉద్యోగం చేస్తూ గత ఏడాది ఉద్యోగ విరమణ చేశాడు. రిటైర్మెంట్ సొమ్ము రూ.38లక్షలు రావాల్సి ఉంది. కాగా అప్పారావు తొలుత లక్ష్మిని, తర్వాత ఆయన చేస్తున్న కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్ రాజేశ్వరిని రెండో పెళ్లి చేసుకున్నాడు. కాగా రావాల్సిన సొమ్ము కోసం రెండు కుటుంబాల మధ్య ఏడాదిగా వివాదం జరుగుతోంది. పెద్దల మధ్య పెట్టినా సమస్య పరిష్కారం కాలేదు. రిటైర్మెంట్ సొమ్ము తమకే కావాలని, తండ్రిని తమకు అప్పగించాలని మొదటి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు రెండో భార్య రాజేశ్వరి పని చేస్తున్న కార్యాలయానికి వెళ్లి వాగ్వాదానికి దిగారు.

అనంతరం రాజేశ్వరి ఇంటికి వెళ్లి టెంట్ వేసి నిరసనకు దిగారు. మరోపక్క రెండో భార్య రాజేశ్వరి, భర్త అప్పారావు కలిసి గొల్లప్రోలు పోలీసు స్టేషన్‌కు వెళ్లి మొదటి భార్య, ఆమె ఇద్దరు పిల్లలు దాడి చేశారని ఫిర్యాదు చేశాడు. అప్పారావు తన మోటారు సైకిల్ తీసుకెళ్లిపోయారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదనపు ఎస్‌ఐ లక్ష్మణస్వామి కేసు విచారిస్తున్నారు.





నీలకంఠేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న విధు శేఖర భారతీ మహాస్వామి, భక్తులకు అనుగ్రహభాషణ

భగవత్ సంకల్పంతోనే కార్య సిద్ధి

శృంగేరీ పీఠాధిపతి విధు శేఖర భారతీ మహాస్వామి
అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి దర్శనం
నరసింహ జయంతి కైంకర్యాలకు రూ.1,11,116 విరాళం

అంతర్వేది, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భగవంతుని సంకల్పంతోనే ప్రతీ కార్యం సిద్ధిస్తుందని శృంగేరీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి అన్నారు. దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న అంతర్వేది పుణ్యక్షేత్రానికి మంగళవారం ఆయన విచ్చేశారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఆలయ అధికారులు, అర్చకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అంతర్వేది సముద్ర తీరంలో పుణ్యస్నానం ఆచరించిన స్వామి తొలి దర్శనంగా క్షేత్రపాలకుడు నీలకంఠేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రదక్షిణ చేసి పురాతన కట్టడమైన శివాలయం, ధ్వజస్తంభం, బ్రిటీషు కాలం నాటి నందీశ్వరుడిని పరిశీలించారు. నీలకంఠేశ్వరస్వామికి పంచామృతాలతో అభిషేకం చేశారు. ఆలయ పునర్నిర్మాణం గురించి అర్చకులు, సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ స్వామీజీకి వివరించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకున్న మహాస్వామికి వేద పండితులు, అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ చేస్తూ ప్రాకార మండపంలో ఉన్న దేవతలను దర్శించుకుంటూ ఆలయ ప్రాకారం, గోపురాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిష్యులతో కలిసి అంతరాలయంలో స్వామిని దర్శించుకున్నారు. ఆలయ విశిష్టత, చరిత్రలను అర్చకులు వివరించారు. రాజ్యలక్ష్మి అమ్మవారిని దర్శించారు. ఆలయ అభివృద్ధి, భక్తుల కోసం నిర్మించబోయే అన్నదాన భవనం, కోనేరు, మాస్టర్‌ప్లాన్ గురించి అధికారులు, అర్చకులను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం భక్తులకు అనుగ్రహభాషణ చేశారు. మానవుని మనసులో ఏముందో, వారు చేసే పనుల్లో తప్పు ఒప్పులను మరొకరు తెలుసుకోవడం కష్టమే కానీ భగవంతుడు సర్వలోకాన్ని క్షణాల్లో తెలుసుకుంటాడన్నారు.సంకల్పం గొప్పదైతే ఏ కార్యాన్నైనా జయించడానికి భగవంతుడు మీ వెంటే ఉంటాడన్నారు. దైవ కార్యాల్లో పాల్గొనడం ప్రతి ఒక్కరి వల్ల కాదని, భగవంతుడు అనుగ్రహిస్తేనే తప్ప దైవ దర్శనం జరగదన్నారు. పశ్చిమ ముఖ దిశగా దర్శనమిస్తున్న లక్ష్మీనరసింహస్వామి ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటూ మీకు ఆశీస్సులు అందజేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మం వైపు నడుచుకుంటూ ఆధ్యాత్మిక భావాలను అలవరచుకోవాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి అనుగ్రహభాషణతో పులకించిపోయారు. అనంతరం భారతీమహాస్వామికి ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆలయ అభివృద్ధి, పురాతన కట్టడాల గురించి వివరించారు. రాజోలు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫార్సు చేయాలని కోరారు. లక్ష్మీనరసింహస్వామి జయంతికి కైంకర్యాల కోసం రూ.1,11,116 విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణకు అందించారు.

కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్, చైర్మన్ రాజా కలిదిండి కుమారరామగోపాలరాజా బహదూర్, దేవదాయ శాఖ తనిఖీ అధికారి రామలింగేశ్వరరావు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల నరసింహారావు (పెద్దకాపు), ఎంపీటీసీ భైరా నాగరాజు, పోతురాజు కృష్ణ, బర్రే శ్రీను, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం భారతి మహాస్వామి తిరుగు ప్రయాణంలో గుడిమెళ్లంక అల్లూరి విశ్వనాథరాజు నివాసం, వేణుగోపాలస్వామి, కనకదుర్గమ్మ ఆలయాలను దర్శించి పాలకొల్లు శంకర మఠానికి వెళ్లారు. సాయంత్రం చంద్రమౌళీశ్వర పూజ, అనంతరం భక్తులు పాద పూజ చేసి వస్త్రాలు, కానుకలు సమర్పించారు. అనంతరం రాజమహేంద్రవరం పయనమయ్యారు.





అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో విధు శేఖర భారతీ మహాస్వామి, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌తో మాట్లాడుతున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ముగ్గురికి తీవ్ర గాయాలు... పిఠాపురం బైపాస్‌లో ఘటన

పిఠాపురం రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం బైపాస్‌లో మంగళవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పిఠాపురం మండలం చిత్రాడ గ్రామానికి చెందిన పెట్ల దుర్గాప్రసాద్ (22) బంగారం పని చేస్తుంటాడు. మంగళవారం ఆయన భార్య సమత, తల్లి సాయికుమారి, రెండేళ్ల పాపతో కలిసి మోటారు సైకిల్‌పై గొల్లప్రోలు మండలం తాటిపర్తి అపర్ణాదేవి ఆలయానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా పిఠాపురం జాతీయ రహదారి సీతయ్యగారి తోట సమీపంలో ముందు వెళ్తున్న గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొన్నాడు. దాంతో కిందపడిపోయిన దుర్గాప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన ముగ్గురినీ తొలుత పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి అక్కడి నుంచి కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. పట్టణ ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బైపాస్ రోడ్డులో ప్రమాద స్థలిలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

వైద్యం వికటించా! గుండెపోటా!

ప్రైవేట్ ఆసుపత్రిలో ఆపరేషన్‌కు వెళ్లిన వ్యక్తి మృతిపై పలు అనుమానాలు

గండేపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ముక్కు శస్త్ర చికిత్స కోసం ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లిన వ్యక్తి కొన్ని నిమిషాల్లోనే మృతి చెందిన సంఘటన కాకినాడ జిల్లా గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామ శివారున ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. జగ్గంపేట మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన చింతల శ్రీను (40) ఈ నెల 21న రాజపూడి వద్ద బైక్ ఢీకొనడంతో గాయాలపాలయ్యాడు. దీంతో అతడిని నీలాద్రిరావుపేట గ్రామ శివారున ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే ముక్కుకి గట్టి దెబ్బ తగలడంతో అక్కడి వైద్యులు శస్త్ర చికిత్స అవసరమని చెప్పారు. అప్పటి నుంచి అదిగో ఇదిగో అంటూ మంగళవారం ఆపరేషన్ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో శ్రీనును ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లి మత్తు ఇవ్వగా కొద్దిసేపటికే మృతిచెందినట్టు సమాచారం. సాయంత్రం ఆసుపత్రి సిబ్బంది శ్రీను బంధువులు ఆపరేషన్ ఏమైందని అడగ్గా గుండెపోటుతో మృతి చెందినట్టు తెలిపారు. దీంతో శ్రీను కుటుంబీకులు ఒక్కసారిగా కుప్పకూలారు. ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి కూడా శ్రీను బాగానే ఉన్నప్పటికీ ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్లగానే చనిపోవడంపై స్థానికులు పలు ఆరోపణలు చేశారు. వైద్యం వికటించిందా... లేక నిజంగానే గుండెపోటు వచ్చిందా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఆసుపత్రి యాజమాన్యం వివరణ కోరడానికి ప్రయత్నించగా ఎవరూ అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.



ఆసుపత్రిలో రోదిస్తున్న బంధువులు, ఇన్‌సెట్‌లో మృతుడు శ్రీను పాత చిత్రం

రోడ్డు ప్రమాదంలో ఒడిశా వాసి మృతి

శంఖవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కత్తిపూడి శివారు సీతంపేట 16వ నెంబరు రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ఒడిశాకు చెందిన జన సురేష్‌కుమార్ (32) మృతి చెందాడు. అన్నవరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఒడిశా రాష్ట్రం రాయగడకు చెందిన కుమార్ ఒడిశా నుంచి రాజమహేంద్రవరం వైపు లారీ నడుపుకుంటూ వెళ్తున్నాడు. కత్తిపూడి సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో లారీ నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సురేష్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. అన్నవరం ఎస్‌ఐ శ్రీహరిబాబు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ శ్రీహరిబాబు

నేడు త్రినాథరావు బాధ్యతల స్వీకారం

అన్నవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానం ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలపై నియమితులైన వేంద్ర త్రినాథరావు బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉదయం పది గంటలకు రామచంద్ర మోహన్‌కు వీడ్కోలు సభ ఏర్పాటు చేసినట్టు దేవస్థానం ఉద్యోగుల సంఘం ఒక ప్రకటనలో పేర్కొంది.

రైతు కూలీ, ఏజెన్సీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో

మహా ధర్నా



ఐటీడీఏ గేటు ఎదుట ధర్నా చేస్తున్న రైతు కూలీ, గిరిజన సంఘాల నాయకులు

రంపచోడవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతులు, కార్మికులు, పోలవరం నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలపై రైతు కూలీ, ఏజెన్సీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన మహా ధర్నా విజయవంతమైంది. రంపచోడవరం ప్రధాన కూడలిలో మానవహారం జరిపి భారీ ప్రదర్శనతో ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాలను ముట్టడించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. రైతుకూలీ సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహాయ కార్యదర్శి వంజం జోగారావు, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాటి బుల్లబ్బాయి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. బడా కార్పొరేట్లకు కోట్లాది రూపాయలు మాఫీ చేస్తున్న ప్రభుత్వాలు రైతు రుణాల మాఫీలో అలసత్వం వహిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల సమస్యలను పట్టించుకోవట్లేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. ఆదివాసీ అటవీ హక్కులను పరిరక్షించాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, డైలీవేజ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు. ఉపాధి హామీ పథకం పని దినాలను 200 వందల రోజులకు పెంచాలన్నారు. రైతు కూలీ, ఏజెన్సీ గిరిజన సంఘాల నాయకులు ఈ.రాంబాబు, కె.రామిరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆపన్నులకు సాయం చేయాలి

ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆపన్నులకు ప్రతి ఒక్కరూ సాయం చేయాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం తిలక్‌రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ప్రతిభగల పేద విద్యార్థులు, క్రీడాకారులకు భవానీ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఆర్థిక సాయం చేశారు. తమ భవానీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి బాధితులకు సహాయం చేస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఐదు నెలల్లో తాము రూ.30 లక్షలకు పైగా సీఎం సహాయనిధి నుంచి బాధితులకు అందేలా చేయగలిగామని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. గడచిన ఐదేళ్లలో వైసీపీ పాలకులు రాజమహేంద్రవరంలో సీఎం సహాయ నిధి నుంచి ఒక్క చెక్కుకూడా ఇప్పించలేకపోయారని విమర్శించారు. అడగ్గానే బాధితులకు సేవ చేయడానికి ముందుకు వస్తున్న జైన్ సేవా సమితిని అభినందించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, విద్యార్థులకు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పండితులను సత్కరించుకోవాలి

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పండితులను, అర్చకులను, కళాకారులను సన్మానించుకోవడం ద్వారా సంస్కృతి సాంప్రదాయాలకు వన్నె తేవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి స్థానిక ఉమా రామ లింగేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పండితులు, అర్చకులు, కళాకారుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ పురోహితులు నాగదేవర పద్మనాభశాస్త్రి దంపతులను, ప్రధానార్చకుడు బీకేఆర్ఎల్ శర్మ దంపతులను, డోలు విద్వాంసుడు చింతలపూడి శేషగిరి దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను ఆలయ కమిటీ అధ్యక్షుడు పోతంశెట్టి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో సత్కరించారు.

నీటి ఎద్దడి రాకుండా చూడండి

రబీలో సాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని చిన ద్వారపూడి రైతులు ఎమ్మెల్యే నల్లమిల్లిని ఆశ్రయించారు. చిన ద్వారపూడి గ్రామం మండపేట పరిధిలోనిది అయినప్పటికీ ఆయకట్టు అనపర్తి నీటి సంఘం పరిధిలో ఉండడంతో అక్కడి కల్వర్టు దిగువ పొలాల సాగునీటికి కీలకంగా ఉంది. కల్వర్టు ఇటీవల దిగిపోవడంతో సాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో రైతులు నల్లమిల్లికి పరిస్థితులను వివరించగా త్వరలోనే శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో ఆలయ ఈవో శ్రీనివాసరావు, చాత్రాతి వెంకటరమణచౌదరి, తమలంపూడి సుధాకరరెడ్డి, కర్రి శేషారత్నం, మల్లిడి శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రులు, క్లినిక్స్, ల్యాబ్‌లకు
అనుమతులు తప్పనిసరి

డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్స్, ల్యాబ్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం ఆయన పలు చోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్షించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్‌హోంలలో ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించాలన్నారు. అనుమతుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని వాటికి సంబంధిత పత్రాలను జతపర్చాలన్నారు. ప్రతి ఆసుపత్రి, డయాగ్నోస్టిక్స్ సెంటర్లలో ధరల పట్టికను నోటీస్ బోర్డుల్లో ఉంచాలనాలన్నారు. కాగా, ప్రైవేట్ ఆసుపత్రుల్లో జనన, మరణాలపై వైద్య, ఆరోగ్య శాఖ గణాంకాధికారి కుమారస్వామి సమీక్ష చేశారు. చట్టం ప్రకారం అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు జననాలు, మరణాలను సకాలంలో నమోదు చేయాలని స్పష్టం చేశారు. తప్పుడు నివేదికలు సమర్పిస్తే చర్యలు తీసుకుంటామనిపేర్కొన్నారు.

మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పీజీ సెట్‌తో సంబంధం లేకుండా ప్రైవేట్ కళాశాలల్లో పీజీలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ముళ్ల మాధవ్, ఉపాధ్యక్షుడు ఎస్ఎస్ఆర్ భార్గవ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్పాట్ అడ్మిషన్ల విషయంలో విద్యార్థులకు న్యాయం జరిగేలా చొరవ చూపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

అంధ విద్యార్థులకు సాయం

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎస్‌కే వీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఆరుగురు నిరుపేద అంధ విద్యార్థులకు దాతలు మంగళవారం సాయం అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఇండియా రివర్ సిటీ సంస్థ అధ్యక్షుడు నాళం నరసింహారావు రూ.35 వేల చెక్కును కళాశాల ప్రిన్సిపాల్ ఎబెల్ రాజబాబుకు కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఇండియా రివర్ సిటీ కార్యదర్శి కెచంద్రశేఖర్, అసిస్టెంట్ గవర్నర్ దొరబాబు, బచ్చు సత్యానందం, దీపిక అక్కల, సుంకర నాగేంద్ర కిషోర్ పాల్గొన్నారు.

డ్రోన్ల సాయంతో సారాబట్టీలపై దాడులు

సీతానగరం, నవంబర్ 26(ఆంధ్రజ్యోతి): డ్రోన్ల సాయంతో సారాబట్టీలపై దాడులు చేసి 1200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. నార్త్‌జోన్ ఇన్‌చార్జి డీఎస్పీ జి.దేవకుమార్ పర్యవేక్షణలో ములకల్లంక భూముల్లో సారాబట్టీలపై కోరుకొండ సీఐ వై.సత్యకిషోర్, సీతానగరం ఎస్ఐ డి.రామ్‌కుమార్ స్టేషన్ సిబ్బందితో ములకల్లంక లంక భూముల వద్దకు చేరుకుని డ్రోన్ల సాయంతో సారా బట్టీలను గుర్తించారు. డ్రమ్ము ల్లో ఉన్న బెల్లం ఊట ధ్వంసం చేశారు. నాలుగు సారాబట్టీలపై దాడులు చేసి వాటిని ధ్వంసం చేశారు. సీఐ సత్యకిషోర్ మాట్లాడుతూ అసాం ఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ 94440904829 , సీతానగరం ఎస్ఐ 94440904832కు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు.

రంగంపేట: రంగంపేట మండలం ఈలకొలను గ్రామంలో నాటుసారా స్థావరాలపై మంగళవారం దాడులు జరిపారు. ఈలకొలను గ్రామంలో 15 లీటర్ల నాటుసారా, 650 లీటర్ల బెల్లపు ఊట స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశామని ఎక్సైజ్ సీఐ సుధ తెలిపారు. ఈలకొలను గ్రామానికి చెందిన కురుకూరి శ్రీనును అరెస్ట్ చేసి మూడు కేసులు నమోదు చేసామని ఆమె తెలిపారు. ఈ దాడుల్లో రంగంపేట ఎక్సైజ్ స్టేషన్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారన్నారు.

రేషన్ బియ్యం కొన్నా.. అమ్మినా చర్యలు తప్పవు

గోకవరం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం కొనుగోలు చేసినా లేదా విక్రయించినా వారిపై కేసులు తప్పవని ఏఎస్‌వో ఎం.నాగాంజనేయులు అన్నారు. గోకవరం శివారు గల అరవపేటలో మంగళవారం ఆయన స్థానికులతో సమావేశం జరిపారు. ఏఎస్‌వో మాటాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న సంగతి తన దృష్టికి వచ్చిందన్నారు. సన్న బియ్యం కంటే రేషన్ బియ్యంలో పోషకాలు ఎక్కువగా ఉంటాయన్నారు. వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డులు అందించడంతో పాటు, కార్డులలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఓ సునీత, మండల రేషన్ డీలర్ల యూనియన్ అధ్యక్షుడు మలిరెడ్డి బుల్లికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


వన సమారాధనలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

దాతృత్వ కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందుంటారు

ధవళేశ్వరం, నవంబరు26(ఆంధ్రజ్యోతి): దాతృత్వ కార్యక్రమాలు చేపట్టడంతో ఆర్యవైశ్యులు ముందు వరసలో ఉంటారని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి అన్నారు. మంగళవారం ధవళేశ్వరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వనసమారాధనలో పాల్గొన్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ప్రముఖ పుణ్యక్షేత్రానికి వెళ్ళిన ఆర్యవైశ్య సత్రాలు, ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించడం వారి దాతృత్వానికి నిదర్శనమన్నారు. ఆర్యవైశ్య నాయకులు ఎమ్మెల్యే గోరంట్లను ఘనంగా సన్మానించారు. అనంతరం రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా ఎన్నికైన తవ్వా రాజాను ఎమ్మెల్యే గోరంట్ల సత్కరించారు. కార్యక్రమంలో మండవిల్లి శివ, శివరామ కలర్ ల్యాంబ్ అధినేత మురళి, గ్రంధి జగన్నాధం, అప్పల నాగభూషణం, కందుల శ్రీనివాసరావు, అప్పన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న రుడా చైర్మన్

కోరుకొండ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఇటీవల రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన బొడ్డు వెంకటరమణ చౌదరి కోరుకొండ మండలం నర్సాపురం గ్రామంలో శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని విచ్చేసి స్వామి వారికి విశేష పూజలు, అర్చనలు జరిపారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి స్వామి వారిని దర్శించుకుని పూజ లు చేశారు. కోనేటి మధ్యలో ఒక భక్తుడు ఏర్పాటు చేసిన 18 అడుగుల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాన్ని సందర్శించి దాత కుటుంబ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు, పలువురు టీడీపీ, జనసేననాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు చేస్తున్న రుడా చైర్మన్ వెంకటరమణ చౌదరి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి


కడియం ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం

రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలి


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ కిషోర్

- జిల్లా కలెక్టర్ ప్రశాంతి
- ఘనంగా రాజ్యాంగ దినోత్సవం
- బీఆర్ అంబేద్కర్‌కు ఘననివాళి
- వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం

రాజమహేంద్రవరం సిటీ/అర్బన్/కల్చరల్, నవంబరు 26(ఆంధ్ర జ్యోతి): అందరూ రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి అన్నారు. మనకు అంబేద్కర్ ఇచ్చి వెళ్లిన వెలకట్టలేని ఆస్తి రాజ్యాంగమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. ఏనాటికి ఆయన రాజ్యాంగం సజీవమన్నారు. జిల్లా వ్యాప్తంగా 75వ భారత రాజ్యాంగ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, జిల్లా కోర్టు ఆవరణ, కార్పొరేషన్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహకిషోర్, కార్పొరేషన్‌లో కమిషనర్ కేతన్ గార్గ్ నివాళులర్పించారు. ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజమహేంద్రవరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కృష్ణనాయక్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాజ్యాంగ ప్రవేశికపై ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రాజనీతిశాస్త్ర విభాగం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ప్రకాష్‌బాబు భారత రాజ్యాంగ రచన ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఆంధ్రకేసరి యువజన సమితి ప్రధాన కార్యదర్శి మాదిరాజు శ్రీనివాస్ ఇన్నీసుపేట, స్వాతంత్ర సమరయోధుల పార్కులో భారత రాజ్యాంగ ఆమోద దినం సభను నిర్వహించారు. మన్యం నవీన్ హాజరై మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. సమితి అధ్యక్షుడు దేశిరెడ్డి బలరామ నాయుడు మాట్లాడుతూ రాజ్యాంగ రచన కమిటీలో రాజమహేంద్రవరానికి చెందిన టంగుటూరు ప్రకాశం పంతులు, దుర్గాబాయి దేశ్‌ముఖ్‌లు ఉండడం ఈ ప్రాంత వాసులకు గర్వకారణం అన్నారు. సీతంపేట గ్రంథాలయలో క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు రిటైర్డ్ ఎల్ఐసీ ఆఫీసర్ చెక్క తాతారావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్‌కుమార్, చాపల చిన్నారాజు, జీవీ సుందర్, రేలంగి శ్రీదేవి, బొమ్ముల దత్తు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, రుడా మాజీ ఛైర్‌పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

దివాన్‌చెరువు: నన్నయ వర్శిటీలోని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి విశ్వవిద్యాలయ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సెమినార్ హాల్‌లో రాజనీతిశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందని, రాజ్యాంగస్ఫూర్తిని కాపాడేవిధంగా ప్రతిఒక్కరూ నడచుకోవాలన్నారు. వివక్షలేని సమాజం కోసం అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. రాజ్యాంగ ఔన్నత్యాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని కోరారు. ప్రవేశిక పఠనం చేయాలని, అధ్యాపకులు విద్యార్థులకు రాజ్యాంగ విలువలను తెలియజేయాలని సూచించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, రాజనీతిశాస్త్రం కోర్సు కోఆర్డినేటర్ యామినీజ్యోత్స్న, వర్శిటీ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు. స్థానిక వీజే ఫార్మసీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ ఎన్‌వీవీ జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.నరేంద్ర మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ బి.సునీల్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కడియం: స్థానిక ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం, సాంఘిక దినోత్సవం నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్ఎం రఫీయుద్దీన్ మాట్లాడుతూ రాజ్యాంగంపై అందరికీ అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు రాజ్యాంగం ద్వారా పౌరులకు సంక్రమించిన హక్కులు తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, గాంధీ, అంబేద్కర్, ఝాన్సీలక్ష్మీబాయి, వేషధారణలు అం దర్ని అలరించాయి. మురమండలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో ముంగమూరి చినబాబు, గెడ్డం ఇస్సాకు, తూలూరి చిన్నబ్బాయి, వడ్డి ప్రకాశం, బత్తిన లాజర్ పాల్గొన్నారు. పొట్టిలంకలో అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన రాజ్యాంగ దినోత్సవం లో రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా వెంకటరత్నంరాజు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నక్కా వెంకటరత్నరాజు, చంటిబాబు, బడుగు సత్తిబాబు, అంబటి రాజారత్నం పాల్గొన్నారు.


రామవరంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నల్లమిల్లి

రంగంపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో ఎంపీడీవో సాయిబాబు బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో తహశీల్దార్ ఉండవిల్లి రంజిత్‌కుమార్, ఈవోపీఆర్డీ పి.వెంకటరత్నం పాల్గొన్నారు. రంగంపేట జడ్పీ హైస్కూల్లో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల నమూనాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు.

బిక్కవోలు: కొంకుదురు ఉన్నత పాఠశాలలో ముందుగా హెచ్ఎం ఎం.శ్రీనివాస్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు లక్ష్మణరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రదర్శించారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సత్యకృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించి రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు.


రాజ్యాంగ పీఠికను పఠిస్తున్న ఎమ్మెల్యే వాసు

రాజానగరం: గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రిజిస్ట్రార్ పీఎంఎంఎస్ శర్మ మాట్లాడుతూ హక్కులను పొందడంతో బాటు విధులనుకుడా సక్రమంగా నిర్వర్తించాలన్నారు. సమాజంలో బాధ్యతగా నడచుకోవాలన్నారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తృత్వపోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీన్ బి.శ్రీనివాసరాజా, ఎన్ఎస్ఎస్ పీవో బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీతానగరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.చిట్టిబాబు అంబేడ్కర్ చిత్రపటానకి పూలమాల సమర్పించి భారత రాజ్యాంగ ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం రాజ్యాంగం ద్వారా సంక్రమిస్తాయని చెప్పారు. రాజనీతి అధ్యాపకులు వెంకటేష్ భారత రాజ్యాంగం చరిత్రను వివరిస్తూ ప్రాథమిక హక్కులు వినియోగించుకునే పౌరులు బాధ్యతలను కూడా నెరవేర్చాలని చెప్పారు. ఈ మేరకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

అనపర్తి: రామవరంలో ముందుగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నివాసంలో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అంబేడ్కర్ అందించిన రాజ్యాంగం ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచిందని రాజ్యాంగ విలువలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో తమలంపూడి సుధాకరరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, తేనెల శ్రీనివాస్, చింతా సురేష్‌రెడ్డి, పాల్గొన్నారు. అనపర్తిలోని బాలికోన్నత పాఠశాలలో హెచ్ఎం కర్రి కళ్యాణి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులకు జనరల్ నాలెడ్జి పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

చెరువులో మునిగి వ్యక్తి మృతి

కోరుకొండ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీరంగపట్నంలో మంగళవారం సాయంత్రం స్నానం చేయడానికి చెరువులోకి దిగి ప్రమాదవశాత్తూ రాపేట శ్రీనివాస్(40) మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శ్యామ్‌సుందర్ తెలిపారు.

పీటీఎం వాయిదా వేయాలి

దివాన్‌చెరువు, నవంబరు26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పాఠశాలల్లో వచ్చే నెల 7న జరుపతల పెట్టిన తల్లిదండులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం వాయిదా వేయాలని ఎస్టీయూ రాష్ట్ర ఎయిడెడ్ కన్వీనర్ సూరి జయత్రినాథబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగల్లో ఒకటైన సుబ్రహ్మణ్యషష్టి ఉత్సవం ఆరోజే (7వ తేదీన) జరుపుకుంటున్నారన్నారు. ఈ కారణంగా వివిధ ప్రాంతాల్లో తీర్థ మహోత్సవాలు ఘనంగా జరుగుతాయని తెలిపారు. అందువల్ల సాధారణంగా షష్టి రోజున విద్యార్థులు పాఠశాలలకు హాజరుకారని అన్నారు. అందుకే డిసెంబరు 7వ తేదీన నిర్వహించనున్న సమావేశాన్ని వేరొక రోజుకు వాయిదా వేయాలని జయత్రినాథ్ కోరారు.

శ్రీశైలం ఆలయంలో
భక్తులకు మొక్కల పంపిణీ

కడియం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలో కేదారీ గౌరీ వ్రతాలు నిర్వహించుకునే భక్తులకు బుర్రిలంకగ్రామానికి చెందిన ఈశ్వర ఫామ్స్ నర్సరీ అధినేత తాడాల విష్ణుచక్రవర్తి-రాజరాజేశ్వరి దంపతులు వారి కుటుంబసభ్యులు మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఉప కార్యనిర్వాహణాధికారిణి ఆర్.రవణమ్మ, సహాయ కమిషనర్ ఈ.చంద్రశేఖరరెడ్డి, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

కడియంలో వైద్యశిబిరం

కడియం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక వెలుగుబంటి రామచంద్రరావు కళ్యాణ మండపం వద్ద రాజమహేంద్రవరం ఎస్ఎంఎఫ్‌జీ గ్రామశక్తి బ్యాంకు ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. టీడీపీ మండలాధ్యక్షుడు వెలుగుబంటి నాని మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న వైద్యకార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు.

బిక్కవోలుకు పోటెత్తిన భక్తులు


అలంకార రూపంలో కుమారసుబ్రహ్మణ్యస్వామి

బిక్కవోలు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం ఆఖరి మంగళవారం కావడంతో బిక్కవోలులోని ప్రాచీన శ్రీకుమారసుబ్రహ్మణ్య స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఉదయం నుంచి బారులుతీరి స్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా 326 మంది దంపతులు సర్ప, నాగ, నేత్ర దోష నివారణ పూజలు చేశారు. స్వామికి లక్ష బిల్వార్చన, పంచామృతాలతో అభిషేకాలు జరిపారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాదాన్ని అందించామని ఆలయ ఈఓ ఆకెళ్ల భాస్కర్ తెలిపారు.

అగస్త్యేశ్వరునికి వైభవంగా లక్ష బిల్వార్చన

ధవళేశ్వరం, నవంబరు26(ఆంధ్రజ్యోతి): కార్తీక బహుళ ఏకాదశి సందర్భంగా బాలాత్రిపుర సుందరి సమేత అగస్త్యేశ్వరస్వామికి మంగళవారం లక్ష బిల్వార్చన జరిపారు. ఉదయం నగర సంకీర్తనతో మొదలైన కార్యక్రమాలు, విఘ్నేశ్వర పూజ అనంతరం ఏకాదశి రుద్రాభిషేకాలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధ శర్మ, గ్రామసభాపతి మంగళంపల్లి చంద్రశేఖరశాస్త్రి ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన జరిపారు. మహిళలచే అమ్మవారికి సామూహిక లక్షకుంకుమార్చన, లలితా పారాయణం జరిపారు. సాయంత్రం రుద్రహోమం, సూర్య నమస్కారాలు, జ్యోతిర్లింగార్చన, ప్రకార సేవ, స్వామి అమ్మవార్లకు శాంతి కల్యాణం నిర్వహించారు.

షష్ఠి మహోత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు

కోరుకొండ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): చారిత్రాత్మక కోరుకొండలోని శ్రీ వల్లీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 71వ వార్షిక షష్ఠి మహోత్సవాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చేనెల 7 నుంచి 12వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వుల్లి వీర భద్రవెంకట సత్యప్రసాద్ , ఉపాధ్యక్షులు బదిరెడ్డి సత్యనారాయణ మూర్తి తెలిపారు. మంగళవారం కోరుకొండ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణ మండపం లో ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వుల్లి బుజ్జిబాబు, వైస్ ప్రెసిడెంట్ బదిరెడ్డి దొర, కార్యదర్శి ఒంటిపల్లి సత్యనారాయణ, కోశాధికారి కటకం సత్యనారాయణ పాల్గొన్నారు.

నర్సాపురంలో 18 అడుగుల సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠ

కోరుకొండ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కోరుకొండ మండలం నర్సాపురం గ్రామంలో మంగళవారం కోనేటి మధ్యన దాత తోట సత్యనారాయణ, కుమారి దంపతులు, తోట వెంకటరామకృష్ణ సురేఖ దంపతులు, తోట పాండవులు లక్ష్మిపార్వతి దంపతులు ఆర్థిక సహకారంతో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిపారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు ముందు ఆలయ ప్రధాన అర్చకులు మర్ల ప్రభాకరస్వామియాజులు, మర్ల రాజా ఆధ్వర్యంలో మండపారాధన, హోమాలు, ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరిపారు.

భక్తిశ్రద్ధలతో ఏకాదశి భజనలు

కోరుకొండ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పవిత్ర కార్తీకమాసం సందర్భంగా కోరుకొండ పరిసర గ్రామాల్లోని అన్ని ఆలయాల వద్ద 24 గంటలు పాటు ఆపకుండా జరిగే ఏకాహం భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంబుపట్నం రామాలయం వద్ద, కోరుకొండ పాండురంగ స్వామి ఆలయం వద్దనర్సాపురం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వద్దప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

కడియం/రాజమహేంద్రవరంరూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందచేసారు. వేమగిరి గ్రామానికి చెందిన బిక్కిన వీర రాఘవకు రూ. 83,428 వీరవరం గ్రామానికి చెందిన వుజ్జి నాగమణికి రూ. 25,000 మాధవరాయుడుపాలెం గ్రామానికి చెందిన దోరా వీరవేణికి రూ. 23,920 చెక్కులు అందచేసారు. అన్నందేవుల కోదండరాముడు, దొంతంశెట్టి శ్రీను, లంక రాంబాబు, గోరు నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

● రూరల్ మండలంలో నామవరం గ్రామానికి చెందిన నేలపాల నాగచైతన్యకు రూ. 1,90,819 తొర్రేడు గ్రామానికి చెందిన పలివెల మేరీకు రూ. 1,01,132 ల చెక్కులను అందచేసారు.



నన్నయ వర్సిటీలో నివాళి



కదిలింది ఎర్రదండు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధరను పెట్టుబడిపై 50 శాతం అదనంగా నిర్ణయిస్తూ చట్టం చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా జాతీయ కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, 60 ఏళ్ల పనిచేసి రిటైర్డ్ అయిన వారికి రూ.9 వేలు కనీస పెన్షన్ చెల్లించాలని పలు కార్మిక, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పది కేంద్ర కార్మిక సంఘాలు, పలు రైతు సంఘాలు సంయుక్తంగా ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం రాజమహేంద్రవరంలోని కోటిపల్లి బస్టాండు నుంచి కోటగుమ్మం సెంటర్ వరకూ ర్యాలీ చేశారు. అదానీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అన్ని ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టి.అరుణ్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. కొండలరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కె.జోజి, ఐఎఫ్‌టీయూ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సుందర్‌సింగ్, ఉపాధ్యక్షులు ఎస్ఎస్ మూర్తి, ఏఐటీయూసీ నాయకులు కె. రాంబాబు, తాటిపాక మధు, రైతు సంఘం కార్యదర్శి కె.జ్యోతిరాజు తదితరులు పాల్గొన్నారు.

జై.. భీమ్



రాజమహేంద్రవరంలో ఓఎన్‌జీసీ ఉద్యోగుల వాక్‌థాన్



అంబేడ్కర్ చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి

రాజ్యాంగ దినోత్సవాన్ని ఊరూవాడా ఘనంగా నిర్వహించారు.. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి మంగళవారం నాటికి 75 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా చిన్నా పెద్దా అంతా రోడ్లపైకి వచ్చారు.. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ర్యాలీలు చేశారు.. జై భీమ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు..రాజ్యాంగం మన హక్కు అంటూ నినదించారు.. పలు చోట్ల అంబేడ్కర్ విగ్రహాలకు, ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు.. రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డులో ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో వాన్‌దాన్ నిర్వహించారు.. జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలు నాయకులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. - వివరాలు 8లో

సీతానగరం వ్యవసాయాధికారి

సూర్యరమేష్ సస్పెన్షన్



సీతానగరం,నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయాధికారి సూర్యరమేష్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ప్రశాంతి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.నియోజకవర్గంలోని కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాలకు చెందిన రైతులు ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ధాన్యాన్ని ఏ మిల్లుకైనా అమ్ముకునే అవకాశం ఉంది. అయితే స్థానికం గా ఉన్న మిల్లులకు మాత్రమే పంపాలని కలెక్టర్ చెప్పినట్టుగా మండల వ్యవసాయాధికారి పేరుతో సోషల్ మీడి యాలో ప్రకటన వైరల్ అవుతుంది. ఈ సమాచారం మేరకు ఏవోను సస్పెండ్ చేశామని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

దేశ్ కా ప్రకృతి పరిరక్షణ అభియాన్ యాప్ ప్రారంభం

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిరక్షణ చర్యల్లో భాగంగా వైద్య సేవలందించే లక్ష్యంతో ఆయుష్ విభాగం ద్వారా దేశ్ కా ప్రకృతి పరిరక్షణ అభియాన్ యాప్ ప్రారంభించినట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.యాప్ ప్రారంభం సందర్భంగా తన ఛాంబర్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ఆరోగ్యాన్ని ఆయుర్వేద పద్ధతుల్లో నిర్వహించడం, ఆయా వ్యక్తులకు అనుగుణంగా ఆరోగ్య సూచనలు, ఆహార నియమాలు, మార్గదర్శకాలను అందించడం ఈ యాప్ లక్ష్యమన్నారు. జిల్లా ఆయష్ అధికారి డాక్టర్ కేసీహెచ్ రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి ఇంటికీ వైద్యసేవలందించే లక్ష్యంతో ప్రధాని మోదీ దీన్ని ప్రారంభించారని తెలిపారు.

జూనియర్ కళాశాలలపై

కలెక్టర్ సమీక్ష

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఇంటర్ త్రైమాసిక పరీక్షల ఫలితాలపై సమీక్షించారు.కళాశాలకు వస్తున్న విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కళాశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారు కళాశాలకు వచ్చేలా చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు గుర్తించి సబ్జెక్టుల వారీగా బోధించాలన్నారు. రాబోయే అర్ధసంవత్సర పరీక్షల్లో ఉత్తీర్ణత నూరుశాతం ఉండాలన్నారు. సమావేశంలో జిల్లా ఒకేషనల్ విద్య అధికారి జేవీఎస్ఎస్.సుబ్రహ్మణ్యం, ఆర్ఐవో ఎన్ఎస్‌వీఎల్ నరసింహం,18 జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

ఆసుపత్రులు, క్లినిక్స్, ల్యాబ్‌లకు

అనుమతులు తప్పనిసరి

డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్స్, ల్యాబ్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. పలు చోట్ల మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్‌హోంలలో ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించాలన్నారు. అనుమతులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని వాటికి సంబంధిత పత్రాలను జతపర్చాలన్నారు.ప్రతి ఆసుపత్రి, డయాగ్నస్టిక్స్ సెంటర్లలో ఏ పరీక్షలకు ఎంత ఫీజు వసూలు చేస్తున్నారో ధరల పట్టికను నోటీస్ బోర్డుల్లో ప్రకటించాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో జననాలు, మరణాలను ఆలస్యం చేయకుండా సకాలంలో నమోదు చేయాలని స్పష్టం చేశారు.

పట్టుకుంటే.. ఫైన్!



ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ వెంకటేశ్వర్లు (ఫైల్)

25 రోజులు..రూ.40 లక్షలు

- ఆపేస్తున్నారు..రాసేస్తున్నారు
- ఇప్పటికే 11 వేల చలానాలు
- నిరంతర వాహన తనిఖీలు
- 30 రకాల నిబంధనలు
- ఉల్లంఘిస్తే జరిమానాలు
- నెంబరు లేకుంటే బైక్ సీజ్
- తూర్పు పోలీసుల కొరడా
- నిబంధనలు పాటించాల్సిందే

25 రోజులు.. సుమారు రూ.40 లక్షలు.. ఏంటిది రోజుకు లక్ష పైనే ఉంది ఆదాయం అనుకుంటున్నారా.. ఇదేమిటో తెలుసా.. ప్రతి రోజూ జిల్లా పోలీసులు వాహనాలకు విధించే జరిమానా.. మీరు బండి వేసుకుని బయటకు వెళుతున్నారా.. ఏ నిబంధన పాటించకపోయినా మీ జేబు ఖాళీ అయిపోతుంది జాగ్రత్త.. ఎక్కడో ఒక చోట కేసులు రాసేస్తున్నారు.. మనకు అన్ని ఉన్నాయిగా ఎవడ్రా మనల్ని ఆపేది అనుకుంటూ దర్జాగా వెళ్లినా చిక్కే.. ఎందుకంటే 30 నిబంధనలు బయటకు లాగుతున్నారు.. ఏదో ఒక దానిలో జరిమానా విధించేస్తున్నారు.. బండికి మిర్రర్ లేకపోయినా తప్పే.. తస్మాత్ జాగ్రత్త.. మీ వాహనానికి సకలం సిద్ధం చేసుకుని బయటకు వెళ్లండి.. లేకపోతే మీరు ఫైన్ కట్టిరావాల్సిందే..

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

మా బండి.. మా ఇష్టం.. హెల్మెట్ పెట్టుకోం.. తాగి నడుపుతాం.. పిల్లల చేత డ్రైవింగ్ చేయిస్తాం..ఎక్కడ పడితే అక్కడే వాహనాన్ని పార్కింగ్ చేస్తాం.. సీట్ బెల్ట్ పెట్టుకోం.. అంటే.. జరి మానాతో తాటతీస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పెద్ద పెద్ద శబ్దాలు చేస్తే సైలెన్సర్లను పీకేస్తామంటూ ప్రాక్టికల్‌గా చేసి చూపిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తనిఖీలు ముమ్మరం చేశామని ఎస్పీ నరసింహ కిషోర్ స్పష్టం చేశారు. జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎంతటి తీవ్ర మైన ఉల్లంఘన అయినా వెంటనే వదిలేయాలని నాయకులు హెచ్చరికలూ జారీ చేసేవాళ్లు. కూట మి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ విషయంలోనూ బరితెగింపును సహించేది లేదని గట్టిగానే చెప్పింది.ఈ క్రమంలో పోలీసులకు స్వేచ్ఛగా పని చేసుకొనే సమయం చిక్కింది. దీంతో ట్రాఫిక్‌ని గాడిలో పెట్టే పనిని షురూ చేశారు. రోడ్లపై ఇష్టానుసారం డ్రైవింగ్ చేస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాళ్లపై దృష్టి సారించారు. ఎస్పీ నరసింహ కిషోర్ స్వీయ పర్యవేక్షణలో జిల్లాలో రోజూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ పలు కూడళ్లను ఎంపిక చేసుకుని ఎస్సై దగ్గర నుంచి డీఎస్పీ వరకూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. మరోవైపు వాహనదారులకు జరిమానాలు విధించి పట్టు బిగిస్తున్నారు.

ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి

కొన్నాళ్లుగా ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు.రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపడం,ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించడం చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించడం లేదని స్పష్టం చేస్తున్నారు. పట్టుబడిన వెంటనే చలానా విధించడం అక్కడికక్కడే దానిని కట్టించుకోవడం జరిగిపోతోంది. పోలీసులను చూసి వేరే దారిలో పారిపోయే ప్రయత్నం చేయడానికి వీలులేని చోట్లను ఎంచుకొని మరీ వాహన తనిఖీలు చేస్తున్నారు.సిగ్నల్స్ జంపింగ్, ఇష్టానుసారం డ్రైవింగ్ వంటి విషయాల్లో సీసీ కెమెరాల ఫుటేజీ సహాయంతో చలానా విధిస్తున్నారు. సదరు వాహనం పట్టుబడిన సమయంలో ఆ మొత్తాన్ని జమ చేసుకుంటున్నారు. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషను పరిధిలో ప్రతి రోజూ క్రమం తప్పకుండా వాహన తనిఖీలు నిర్వహించాలని, 30 అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని,ఏ ఒక్క విషయంలో ఉల్లంఘన జరిగినా కేసు నమోదు చేయాలని ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశించారు.నెంబరు ప్లేట్లు నిబంధనల ప్రకారం లేకపోవడం వంటి కేసుల్లో వాహనాన్ని సీజ్ చేస్తున్నా రు. డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో సదరు వాహన చోదకుడి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని ఆర్టీవోకు సిఫారసు చేస్తున్నారు.

25 రోజుల్లో 11 వేల చలానాలు

ఒక్క నవంబరు నెలలో 11,065 మందిపై కేసులు నమోదు చేసి రూ.40 లక్షల జరిమానా వసూలు చేశారు. డ్రంకెన్ డ్రైవ్ వంటి కొన్ని రకాల కేసులను తప్పనిసరిగా కోర్టుకు పంపించాల్సి ఉంటుంది. దానిపై ప్రత్యేక చొరవ చూపు తున్నారు. మంగళవారం(26న) ఒక్క రోజునే రాజమహేంద్ర వరంలో 34 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు పెట్టగా.. ఫస్ట్ స్పెషల్ జ్యుడీషి యల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.జదీశ్వరి రూ.5 వేల చొప్పున జరిమానా విధించారు. ఈ ఏడాదిలో 342 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా 319 మందికి కోర్టు జరిమానా విధించింది. 23 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మొత్తం కేసుల్లో జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో సుమారు 80 శాతం వరకూ ఉన్నాయి.

25 రోజులు.. కేసులు ఇలా..

వ.స. ఉల్లంఘన	చలానాలు	జరిమానా(రూ.)
1. ఎల్ బోర్డు లేకపోవడం	6	600
2. నెంబరు లేకపోవడం	661	67,900
3. అధిక చార్జీ ఆటోలు	1	100
4. డ్రైవరు యూనిఫాం	103	10,500
5.ప్రయాణికులు ఎక్కువ	27	2,700
6. హెల్మెట్ పెట్టుకోకపోవడం	4,840	4,84,000
7. లేన్/లైన్ క్రాసింగ్	26	2,600
8. సిగ్నల్స్ వద్ద అల్లరి	1667	1,68,300
9. పత్రాలు చూపకపోవడం	8	800
10. మిర్రర్లు లేకపోవడం	1	100
11. లైట్లు సరిగా లేకపోవడం	1	100
12. లైట్లు లేకుండా డ్రైవింగ్	11	1100
13. తనిఖీ అధికారులతో గొడవ	324	1,62,000
14. మైనర్లకు వాహనాలివ్వడం	103	1,03,000
15. డ్రైవింగ్ లైసెన్సు లేని వాళ్ల	870	4,35,000
16. వయసు లేకుండా డ్రైవింగ్	229	1,14,500
17. అధిక వేగం	49	19,600
18. ప్రమాదకరంగా డ్రైవింగ్	529	5,26,000
19. మానసికంగా సరిలేని డ్రైవింగ్	5	1,000
20. కండీషన్‌లేని వాహనం	3	3,000
21. ఇన్సూరెన్స్ లేకపోవడం	144	1,44,000
22. సిగ్నల్స్ పాటించకపోవడం	1	100
23. సీటు బెల్టు పెట్టుకోకపోవడం	2	200
24. సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్	381	3,81,000
25. పరిమితికి మించి ప్రయాణం	10	10,000
26. సిగ్నల్ జంపింగ్	102	1,02,000
27. శబ్దాలు, వాయు కాలుష్యం	108	1,08,000
28. రాంగ్/డేంజరస్ పార్కింగ్	747	7,47,000
29. రిజిస్ట్రేషను/ఫిట్‌నెస్ లేకపోవడం	2	4,000
30. డేంజరస్ డ్రైవింగ్	20	2,600
31. డ్రంకెన్ డ్రైవ్	87	4,50,000
మొత్తం	11,065	40,51,800



ఐపీఎల్‌లో గోగన్నమఠం కుర్రోడు

రూ.30 లక్షల రేటు పలికిన సత్యనారాయణరాజు

కాకినాడలోనూ హర్షాతిరేకాలు - 8లో



ధర్మయాత్రలో భాగంగా శృంగేరి జగద్గురువు విధుశేఖర భారతి మహాస్వామి మంగళవారం రాజమహేంద్రవరం విచ్చేశారు. గోదావరి గట్టున ఉన్న శ్రీ శృంగేరి శంకర మఠానికి చేరుకుని భక్తులకు దర్శనమిచ్చారు. ఆయన మరో మూడు రోజులు ఇక్కడే ఉంటారు.

షేర్ మార్కెట్లోకి



కార్పొరేషన్

స్వయం సమృద్ధి సాధించాలనే ఆలోచన

- రాష్ట్రంలోనే తొలిసారి ప్రయత్నం
- గ్రీన్‌బాండ్ పేరుతో ప్రజల వద్దకు
- రూ.45 కోట్ల సేకరణ లక్ష్యం
- సౌర విద్యుదుత్పత్తి ప్లాంట్
- కమిషనర్ కేతన్‌గార్గ్ వెల్లడి

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కొత్త రికార్డును సాధించబోతుంది. ప్రజల నుంచి నిధులు సమీకరించి స్వయం సమృద్ధి సాధించాలనే ఆలోచనతో షేర్ మార్కెట్‌లోకి అడుగుపెడుతుంది. భారీ పరిశ్రమలకు నిధులు సమీకరించే తరహాలో నగరపాలక సంస్థ రాజమహేంద్రవరం నుంచి వాటాలు సమీకరించి వృద్ధి సాధించాలని రాష్ట్రంలోనే తొలిసారిగా వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించిన వివరాలను కమిషనర్ కేతన్ గార్గ్ వివరించారు. ప్రజల నుంచి నిధులు సమీకరించి ముంబై స్టాక్ ఎక్స్ఛేంజీ ద్వారా గ్రీన్ బాండ్లు విక్రయిస్తారు. సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తికి గ్రీన్ బాండ్ల పేరిట ప్రజల నుంచి రూ.45 కోట్ల నిధులు సేకరిస్తున్నట్టు తెలిపారు. నిధుల సమీకరణలో భాగంగా ఫండ్ మేనేజర్‌గా విశాఖపట్నానికి చెందిన అనురాగ్ అసోసియేట్‌ను నియమించినట్టు తెలిపారు. గ్రీన్ బాండ్ల ద్వారా సేకరించిన నిధులు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టి నగరపాలక సంస్థ స్వయం సమృద్ధి సాధిస్తుందన్నారు. నిధులతో 5 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి ప్లాంటును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం వల్ల ఇంధన వనరుల ఆదాతో పాటు కేంద్రం నుంచి 13 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. ఉత్పత్తి చేసిన విద్యుత్ నగరపాలక సంస్థ అవసరాలకు వినియోగించడంతో పాటు ఇతర అవసరాలకు వినియోగించడం వల్ల చార్జీలు ఆదా అవుతాయని చెప్పారు. ఎస్టీపీ ద్వారా విడుదలయ్యే నీటిని శుద్ధి చేసి పైపులైన్ల ద్వారా ఓఎన్జీసీ, గెయిల్, ఆర్‌టీసీ రైల్వే తదితర శాఖలకు సరఫరా చేసి ఆదాయాన్ని సాధిస్తామన్నారు. నగర పరిధిలో రోజుకు 120 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని ఇలా సేకరించే చెత్తను వేరు చేసి సీఎస్సీ తరహా రూ.100 కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంటును లూథర్ గిరి ఎస్టీపీ వద్ద ఏర్పాటు చేసి ఉత్పత్తి చేసిన బయోగ్యాస్‌ను కార్పొరేషన్ వాహనాలకు వినియోగిస్తామన్నారు.ఈ మేరకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్‌తో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఇప్పటికే స్వమృద్ధిలో భాగంగా క్వారీ సెంటర్‌లో ఐవోసీఎల్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేస్తున్నామన్నారు.



గల్ఫ్ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపై అవగాహన సభ.. మాట్లాడుతున్న ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రాంట్స్ ప్రతినిధి రవికుమార్

రిజిస్టర్డ్ ఏజెంట్ల ద్వారానే విదేశాలకు వెళ్లాలి

ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రాంట్స్ ప్రతినిధి రవికుమార్

కొవ్వూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గల్ఫ్ దేశాల్లో ఉద్యోగ, ఉపాధికై రిజిష్టర్డ్ ఏజెంట్లు ద్వారా మాత్రమే వెళ్లాలని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రాంట్స్ ప్రతినిధులు ఎ.రవికుమార్, ఆర్.కృష్ణకుమార్ అన్నారు. విదేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్లి మోసపోతున్న వారిని అప్రమత్తం చేయ దానికి కొవ్వూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మంగళవారం ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రాంట్స్ మిని స్ట్రీ ఆఫ్ ఎక్స్‌ట్రనల్ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వ హించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. టూరిస్టు వీసాపై విదేశాలకు వెళ్లి అక్కడ ఉద్యోగాల్లో చేరడం చట్టరీత్యా నేరమన్నారు. టూరిస్టు వీసా, వర్కు వీసాకు గల తేడాలను వివరించారు. రిజిష్టర్డ్ (లైసెన్సు కలిగిన) ఏజెంటు ద్వారా విదేశాలకు ఉద్యోగాలపై వెళ్లేవారికి విశాఖ, విజయవాడ, కాకినాడల్లో పీడీఓటీ (ప్రీ డిపార్చర్ ఒరియంటేషన్) శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉభయగోదావరి జిల్లాల్లోనే ఎక్కువ కేసులు నమోదవుతున్నాయన్నారు. 2023లో 200 గ్రీవెన్స్ ఉండగా సుమారు 180 ఫిర్యాదులను పరిష్కరించామని ఇంకనూ 23 గ్రీవెన్సు మాత్రమే ఉన్నాయన్నారు. విదేశాలకు వెళ్లే వారికి ప్రభుత్వం ప్రవాస భారతి బీమా యోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. విదేశాలకు వెళ్లేవారు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఈఎంఐజీఆర్ఏటీఈ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో విదేశాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు, లైసెన్సుడ్ ఏజెంట్లు వివరాలు పొందుపర్చడం జరుగుతుందన్నారు. వెబ్‌సైట్‌లో చూసుకుని భద్రత, రక్షణ చూసుకున్న తరువాత విదేశాలకు వెళ్లాలన్నారు. విదేశాలకు వెళ్లి మోసపోయి ఎవరైనా ఇబ్బందులు పడుతుంటే టోల్ ఫ్రీ నంబరు 1800 113090, ప్రవాస భారతి సహాయత కేంద్రం 01126885021, 04027772557 నెంబర్లకు ఫిర్యాదు చేయాలనారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్, పట్టణ సీఐలు పి.విశ్వం, కె.విజయ్‌బాబు, సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నారు.

కొవ్వూరు
• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

చిరస్మరణీయుడు ధన్వంతరి
జయంత్యుత్సవాల్లో ఎమ్మెల్యే మద్దిపాటి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిపాటి

దేవరపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): భారతదేశ ప్రాచీన జీవనవిధానం, ఆనాటి వైద్య విధానాన్ని అందించిన ధన్వంతరిని గుర్తుచేసుకోవల్సిన అవశ్యకత ఉందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. ధన్వంతరి జయంత్యుత్సవాలు దేవరపల్లిలోని కాకర్ల కల్యాణ మండపంలో నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం దేవరపల్లి మండలాధ్యక్షుడు కడియం సత్తిబాబు ఆధ్వర్యంలో మంగళవారం జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ ఇటీవల అన్ని రోగాలకు ఇంగ్లీష్ వైద్యం చేయించడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయని ప్రాచీన వైద్యం అవలంబిస్తే సుఖంగా జీవించవచ్చునన్నారు. వచ్చే ఏడాది నుంచి ధన్వంతరి జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహిస్తానన్నారు. మరో అతిథి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి సహకారం అందిస్తానన్నారు. అనంతరం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కు లను లబ్ధిదారుల కుటుంబాలకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి సువర్ణ రాజు, టీడీపీ మండలాధ్యక్షుడు ఆండ్రూ అనీల్, గన్నమని హరికృష్ణ, సుంకర దుర్గారావు, కొయ్యల మూడి చినబాబు, జీఎంఏ కుమార్, డాక్టర్ కడియం సుమంత్, కాశీ పాల్గొన్నారు. తదుపరి దేవరపల్లిలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే మద్దిపాటి పరిశీలించారు.

రబీ సాగుకు ఎంటీయూ 1121 అనుకూలం
కొవ్వూరు వ్యవసాయాధికారి గంగాధర్

కొవ్వూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా రైతులు ఎరువుల వాడుకోవాలని కొవ్వూరు మండల వ్యవసాయాధికారి ఎ.గంగాధర్ అన్నారు. కొవ్వూరు మండలం వేములూరు, నందమూరు గ్రామాల్లో మంగళవారం పొలంబడి కార్యక్రమాలను నిర్వహించారు. గత ఏడాది పంట కోతల అనంతరం రైతుల పొలాల్లో సేకరించిన మట్టి నమూనాలకు సంబంధించి భూసార పరీక్షా ఫలితాల కార్డులను రైతులకు అందజేశారు. ఏవో మాట్లాడుతూ రైతులు రబీకి అనువైన పంట రకం ఎంటీయూ 1121 సాగు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు ఇ.హరిశ్చంద్రప్రసాద్, జె.విజయబాబు, ఎం.సత్యనారాయణ, జి.సత్యనారాయణ, బి.రవి, రాంబాబు, వ్యవసాయ, ఉద్యాన సిబ్బంది పాల్గొన్నారు.

నిడదవోలులో మునిసిపాలిటీ
వజ్రోత్సవ చిహ్నం ఏర్పాటు!

నిడదవోలు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నిడదవోలు గణపతి సెంటరులోని మున్సిపల్ స్థలంలో ఐ లవ్ నిడదవోలు పార్కును ఏర్పాటు చేయడం పట్టణానికే తలమానికంగా నిలిచిందని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. మంగళవారం స్థానిక ఐ లవ్ నిడదవోలు పార్కులో పురపాలక సంఘం 60 ఏళ్ల వజ్రోత్సవ చిహ్నం ఏర్పాటు పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న కాలంలో పట్టణాభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. నిడదవోలు పురపాలక సంఘం ఏర్పడి 60ఏళ్లు కావస్తున్న వేళ ఈ చిహ్నం ఏర్పాటు ప్రత్యేకతను సంతరించుకొంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, కౌన్సిలర్ కారింకి నాగేశ్వరరావు, మద్దిపాటి ఫణీంద్ర, గంగుల గోపీయాదవ్, చిలకల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు చేరిన కార్పొరేటర్ పాదయాత్ర


కొవ్వూరులో విశాఖ కార్పొరేటర్ గోవిందరెడ్డి

కొవ్వూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విశాఖ నుంచి భద్రాచలం వరకు టీడీపీ కార్పొరేటర్ చేపట్టిన పాదయాత్ర మంగళవారం కొవ్వూరు చేరుకుంది. చంద్రబాబు జైలు నుంచి విడుదలై ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని భద్రాచలం శ్రీరాముడికి విశాఖపట్నం 69వ డివిజన్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి మొక్కుకున్నాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 20న పాదయాత్ర ప్రారంభించారు. మంగళవారం రాజమహేంద్రవరం నుంచి కొవ్వూరు చేరుకుంది. గోవిందరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి, జైలులో పెట్టారని, మనస్థాపానికి గురయ్యానని, జైలు నుంచి విడుదలై చంద్రబాబు సీఎం అయితే భద్రాచలానికి పాదయాత్రగా వస్తానని మొక్కుకున్నట్టు చెప్పారు. ఇప్పటివరకు 200 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తయ్యిందన్నారు.

చాగల్లులో లక్ష రుద్రాభిషేకం

చాగల్లు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీపార్వతి సమేత శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం ఏకాదశి మంగళవారం లక్ష రుద్రాక్షలతో అభిషేకం జరిగింది. ఆలయార్చకులు వేదమంత్రాలతో పూజా కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు పాలకుర్తి ప్రభాకరచౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరెడ్డి, బొనిగే రాంబాబు, ఎం.భద్రందొర, కారింకి వెంకటేశ్వరరావు, చిన్నం మురళికృష్ణ పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

కొవ్వూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : యాజమాన్యాలకు పూర్తి హక్కులను కల్పిస్తూ తీసుకొచ్చిన మూడు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని పీవోడబ్ల్యు నాయకురాలు ఈ.మల్లిక డిమాండ్ చేశారు. మూడు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులు, రైతులు జీవించే హక్కులను కాపాడాలని కొవ్వూరు గోదావరి మాత మెకానికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మల్లిక మాట్లాడుతూ ఈ చట్టాల వల్ల కార్మికులు జీవించే హక్కును కోల్పోతున్నారన్నారు. పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి

- 'నన్నయ' వీసీ శ్రీనివాసరావు
- ఘనంగా రాజ్యాంగ దినోత్సవం
- బీఆర్ అంబేడ్కర్‌కు ఘననివాళి
- వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం


బీఆర్ అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎస్పీ కిషోర్

దివాన్‌చెరువు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం ద్వారా దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందని, రాజ్యాంగస్ఫూర్తిని కాపాడేవిధంగా ప్రతిఒక్కరూ నడచుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వై.శ్రీనివాసరావు అన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పలుచోట్ల మంగళవారం నిర్వహించారు. నన్నయ వర్శిటీలోని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహానికి విశ్వవిద్యాలయ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సెమినార్ హాల్‌లో రాజనీతిశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వివక్షలేని సమాజం కోసం అంబేడ్కర్ చేసిన కృషిని కొనియాడారు. రాజ్యాంగ ఔన్నత్యాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని కోరారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ భావితరాలకు వాటిఫలాలను అందించాల్సిన బాధ్యత యువతపై ఉందని చెప్పారు. ప్రవేశిక పఠనం చేయాలని, అధ్యాపకులు విద్యార్థులకు రాజ్యాంగ విలువలను తెలియజేయాలని సూచించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, రాజనీతిశాస్త్రం కోర్సు కోఆర్డినేటర్ యామినీజ్యోత్స్న, వర్శిటీ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొవ్వూరు: కొవ్వూరులో ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాణి సుస్మిత బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బందితో రాజ్యాంగ స్ఫూర్తిని నింపే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏవో జీఎస్ ఎస్ జవహర్ బాజీ, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కంటమణి రామకృష్ణారావు, దాయన రామకృష్ణ, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు నివాళులర్పించారు. నాయకులు కంటమణి రమేష్‌బాబు, నగళ్లపాటి శ్రీనివాస్, దొమ్మేరు సర్పంచ్ తానేటి కుమారి, కవల నాగేశ్వరరావు, మాసా ఆనంద్ పాల్గొన్నారు. స్థానిక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్ ఎం.జయలక్ష్మి ఆధ్వర్యంలో కొవ్వూరు కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వ గిరిజన సంక్షేమ కళాశాల బాలికల వసతిగృహ విద్యార్థులకు ఫస్ట్‌ఎయిడ్ కిట్లు, ఐరన్ సిరప్‌లు పంపిణీచేశారు. కార్యక్రమంలో మద్దుల సోమరాజు, కోట్ల వీరరాఘవులు, రమేష్, మధు, రమణబాబు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జె.సునీత అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ రచన ముసాయిదా తయారుచేయడానికి అంబేడ్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: స్థానిక విజేత స్కూల్లో ప్రధానోపాధ్యాయుడు ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో సమాజంలో వివిధ రంగాల్లో పేరొందిన పలువురిని సత్కరించారు. దీనికి ఎంఈవోలు బాలామణి, నెహ్రూజీ విచ్చేసి మాట్లాడుతూ ఉపాధ్యాయులు రాజ్యాంగం పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించాలని, నైతిక విలువలు బోధించాలని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు భరత మాత, తెలుగు తల్లి, అంబేడ్కర్ వంటి వివిధ వేషధారణలలో అలరించారు. అనంతరం ఎంపీపీ జె.పోసిరాజు, సీనియర్ పాత్రికేయుడు అప్పనరాజా, న్యాయవాది కల్లూరి సుబ్రహ్మణ్యం, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు అనసూరి నవతేజ, జోడాల వెంకటేశ్వరరావు, గెడ్డం గణేష్, కూన లీలావతి, పి.బలరామకృష్ణ, నరేష్, కె.ఆశాజ్యోతి, ఎం.నాగరాజు తదితర 15 మందికి విశిష్ట పురస్కారాలు అందించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఏఎస్‌వో జోడాల వెంకటేశ్వరరావు విచ్చేసి బీఆర్ అంబేడ్కర్, బాబూ రాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు పుస్తకాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెరవలి: మండలంలోని అజ్జరం నెంబర్-1 ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం వీఎస్‌ఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం శరీరమైతే రాజ్యాంగం ఆత్మలాంటిదని, ప్రభుత్వాలకు దిశానిర్దేశాలు చూపిస్తుందన్నారు. ఉపాధ్యాయులు కందికుప్ప కాశీ విశ్వనాథం మాట్లాడుతూ 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఆమోదించగా 1950 జనవరి 26న నుంచి అమలులోకి వచ్చిందని, దాంతో నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.

నిడదవోలు: నిడదవోలులోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో కళాశాల ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ బి.మేరీ సుజాత మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అందించిన అంబేడ్కర్ అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. పౌరశాస్త్ర అధ్యాపకులు బి.వెంకటరమణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా మన హక్కులు బాధ్యతలను విద్యార్థులంతా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎన్.భాస్కరరావు, ఎన్.రామచంద్రరావు, నెహ్రూ యువకేంద్రం వలంటీర్ ఆకుల సత్య, ఎన్ఎస్ఎస్ పీవో బీఏసు రత్నం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాయికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోపాలపురం: వేళ్లచింతలగూడెంలో జరిగిన కార్యక్రమంలో దొడ్డి వెంకటేశ్వర్లు, కొయ్యి వెంకటరమణ, మరపట్ల హరీష్, రాపాక శ్రీను, కరుటూరి చిరంజీవి పాల్గొన్నారు.

దేవరపల్లి: స్థానిక బీహెచ్ఎస్ఆర్ అండ్ వీఎల్ఎం డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బాలల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవానికి ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు విచ్చేసి మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాపాలన జరిగితేనే ప్రజాస్వామ్యంలో ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. రాజ్యాంగ విలువలను ప్రతిఒక్కరు గౌరవించాలని సూచించారు. రాజ్యాంగ ప్రవేశిక వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బాలల కమిటీ సభ్యులు ఉండవల్లి కృష్ణారావు, ఆచంట సుభాష్‌చంద్రబోస్, నలమాటి లలిత, ప్రిన్సిపాల్ పీడీఎస్ కుమార్, ఏవో ఆనంద్‌ప్రసాద్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.విక్రమ్, పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, సూపరింటెండెంట్ శాంతి, గ్రంథాలయాధికారి అనీత, బీజేపీ నాయకుడు దున్నా సుమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల: స్థానిక శాఖా గ్రంథాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ గుదె సుశీల, లైబ్రేరియన్ ఏవీ రమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం వల్లనే దేశంలో ప్రజలు స్వేచ్ఛ, సమానత్వంతో పరిపాలింపబడుతున్నారన్నారు. కార్యక్రమంలో పాఠకులు ఎం.రవికుమార్, జి.అశోక్, జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

చాగల్లు: స్థానిక శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో రాజ్యాంగా నిర్మాత అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాజ్యాంగా పీఠికను సామూహికంగా పఠించారు. గ్రంథాలయాధికారి గద్దె శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు మనకు అన్ని విధాలుగా రక్షణగా ఉంటున్నాయన్నారు. వెత్సా గంగాధరం, ఇంటి శంకరం తదితరులు పాల్గొన్నారు.


వేళ్లచింతలగూడెంలో అంబేడ్కర్‌కు నివాళి


నిడదవోలులో విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం


చాగల్లులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం


కొవ్వూరులో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో సుస్మిత


కొవ్వూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి


తాళ్లపూడిలో దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు


పెరవలి: అజ్జరం పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం


దేవరపల్లిలో విద్యార్థులకు బహుమతుల ప్రదానం



నల్లజర్లలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

టీడీపీ సభ్యత్వ నమోదు

పెరవలి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల ప్రమాద బీమా ఉంటుందని ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బిశెట్టి సత్తిరాజు అన్నారు. మండలంలోని మల్లేశ్వరంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆకుల వెంకటేశ్వరరావు, మేడిచర్ల భాస్కర్, సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

ఐపీఎల్‌లో గోగన్నమఠం కుర్రోడు
రూ.30 లక్షల రేటు పలికిన సత్యనారాయణరాజు.. అంతటా హర్షాతిరేకాలు

ఐపీఎల్‌కు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఏ చిన్న అప్‌డేట్ వచ్చినా అది క్రీడాభిమానులకు అది పండగలాంటిదే. అందులోనూ ఐపీఎల్ సీజన్‌లో ఎవరు ఏ జట్టు తరపున ఆడతారోనన్నది తీవ్ర ఉత్కంఠ కలిగించే అంశం. అలాంటిది మన కోనసీమ కుర్రాడొకడు ఐపీఎల్‌కు ఎంపికవడం ఎంత పెద్ద విషయం మరి. మామిడికుదురు మండలం గోగన్నమఠం గ్రామానికి చెందిన పెన్మెత్స వెంకట సత్యనారాయణరాజు ఐపీఎల్ వేలంలో రూ.30 లక్షల పలికి ముంబై ఇండియన్స్‌లో చోటు సంపాదించేశాడు. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని క్రికెట్ అభిమానులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ గోదావరి జిల్లా కుర్రాడి ఆట కోసం అంతా ఎదురుచూస్తున్నారు.


సత్యనారాయణరాజు

కాకినాడఅర్బన్/మామిడికుదురు,నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆ సోదరులిద్దరికీ చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే పిచ్చి. ఎలాగైనా సరే ఆటలో అదరగొట్టాలన్నదే వారి టార్గెట్. అందుకు అనుగుణంగా తల్లిదండ్రుల ప్రోత్సాహం, శిక్షకుల సహకారం క్రికెట్‌లో వారు రాణించేందుకు తోడ్పడ్డాయి. ఐపీఎల్ వేలంలో రూ.30 లక్షలు దక్కించుకుని ముంబై ఇండియన్స్‌లో చోటు సంపాదించిన ఆటగాడు పెన్మెత్స వెంకట సత్యనారాయణరాజు ఈ సోదరుల్లో ఒకరు. అతనితోపాటు సోదరుడు పాండురంగ రాజు క్రికెట్‌లోనే రాణిస్తున్నాడు. పలు రంజీ ట్రోఫీల్లోనూ ఇతనూ పాల్గొన్నాడు. ఐపీఎల్‌లో చోటు సంపాదించుకున్న వెంకట సత్యనారాయణరాజు తండ్రి పెన్మత్స రమేష్‌రాజు స్వగ్రామం అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం గోగన్నమఠం. దాంతో సత్యనారాయణరాజు ప్రాథమిక విద్యాభ్యాసం స్థానికంగానే ఓ ప్రైవేటు స్కూలులో జరిగింది. తదనంతరం కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. తమ పిల్లల అభీష్టం మేరకు పదో ఏట నుంచే అన్నదమ్ములకు రమేష్‌రాజు క్రికెట్‌లో శిక్షణ ఇప్పించారు. అక్కడ క్రికెట్‌లో ఓనమాలు నేర్చుకుని తమ ప్రస్థానాన్ని మళ్లీ కోనసీమ నుంచి ప్రారంభించారు. అంబాజీపేటలోని క్రికెట్ సబ్‌సెంటర్‌లో ఈ సోదరులు మూడు సంవత్సరాలు శిక్షణ తీసుకున్నారు. తర్వాత ఉద్యోగరీత్యా రమేష్‌రాజు కాకినాడలో స్థిరపడడంతో కాకినాడలోని జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెంటర్‌లో వీరిద్దరూ శిక్షణ పొంది రాటుదేలారు. అక్కడి నుంచి అండర్-14 నుంచి అండర్-19 వరకు జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రికెట్ పోటీల్లోను, అండర్-23 నుంచి అండర్-25 వరకు రాష్ట్రస్థాయి పోటీల్లోను, ఆంధ్రా రంజీ ట్రోఫీల్లో పాల్గొని వీరు ప్రతిభ కనబరిచారు. ఇక ఇంటర్ వరకు ఆదిత్యలో చదివిన సత్యనారాయణ రాజు ఎస్ఆర్ఎంలో ఎంబీఏ పూర్తిచేశారు. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న ధ్యేయంతో ఉండగా, ఆంధ్రా ప్రీమియల్ లీగ్‌లో గోదావరి టైటాన్స్ తరపున పాల్గొని ఇప్పుడు ఏకంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ ముంబై జట్టుకు ఎంపికయ్యాడు. గతంలో తన వద్ద శిక్షణ తీసుకుని జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వడంపై ఏసీఏ కోచ్ మట్టా సత్తిబాబు ఆనందం వ్యక్తం చేశారు. అటు డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న రాజు తమ్ముడు పాండురంగరాజు కూడా క్రికెట్‌లో మరింత రాణించాలనుకుంటున్నాడు. ఇటు ఫాస్ట్‌బౌలర్‌గా సత్యనారాయణరాజు ఆట కాకినాడ క్రికెట్ అభిమానులకు సుపరిచితమే. ఐపీఎల్ వేలం పాటలో గోగన్నమఠం గ్రామానికి చెందిన సత్యనారాయణరాజును ముంబై ఇండియన్స్ దక్కించుకోవడంతో స్వగ్రామంలోను, ఇటు కాకినాడ నగరం లోనూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన రాజుకు అభినందనలు తెలియజేస్తున్నారు. కాగా తమ కుమారులను ఎంతగానో ప్రోత్సహించిన క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ, రహీంలకు ఈ సందర్భంగా తండ్రి రమేష్‌రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.


ఏసీఏ కోచ్ సత్తిబాబుతో సత్యనారాయణరాజు (ఫైల్)


తల్లిదండ్రులతో సోదరులు

అంధుల పాఠశాలకు ఆర్థిక సాయం

కొవ్వూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అంధుల పాఠశాలకు ఆర్డీవో రాణి సుస్మిత ఆర్థిక సాయం అందజేశారు. కొవ్వూరులోని దృష్టి ప్రదాత అంధుల పాఠశాల విద్యార్థులకు అంధ లిపి పలకలు, చేతి కర్రలు కొనుగోలు నిమిత్తం డివిజనల్ పరిపాలన కార్యాలయం తరపున ఆర్డీవో మంగళవారం ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్‌కు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో జీఎస్ఎస్ జవహర్ బాజీన, సిబ్బంది పాల్గొన్నారు.

మినుము పంటకోత ప్రయోగం

తాళ్లపూడి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడిపూడిలో వరి, మినుము పంట కోత ప్రయోగాలు ఉప గణాంకాధికారులు శ్యాంప్రసాద్, సోమరాజుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. రైతు గర్రే వెంకటరమణ, నారెడ్డి గంగాధర్ భూముల్లో ప్రయోగాలు జరుపగా వరి ఎంటీయూ 1318 రకం ఎకరాకు 35 బస్తాల దిగుబడి వచ్చిందని, మినుము పీయూ 31 రకం ఎకరాకు ఆరు క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌వో జోడాల వెంకటేశ్వరరావు, వీఏఏలు, ఇన్సూరెన్స్ ఏజెంట్‌లు పాల్గొన్నారు.

ఉసులుమర్రులో వేంకటేశ్వరస్వామి కల్యాణం

పెరవలి, నవంబరు26(ఆంధ్రజ్యోతి): కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని ఉసులుమర్రులో గోదావరి పుష్కరఘాట్ వద్ద వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహించారు. టీడీపీ నాయకుడు బూరుగుపల్లి శ్రీనివాస్.. స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో పిప్పర రవి, శ్రీను, ఉప్పలపాటి సత్తిరాజు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ వనసమారాధన

నిడదవోలు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నిడదవోలులోని పటిక ఫ్యాక్టరీ వెనుక కొబ్బరితోటలో మంగళవారం నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, బూరుగుపల్లి శ్రీనివాస్, కారింకి నాగేశ్వరరావు, నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గనిరెడ్డి శంకరరావు, అలజంగి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు రామాలయంలో ఏకాహం

కొవ్వూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు బస్టాండ్ సమీపంలోని మొక్కచింతల రామాలయంలో కార్తీకమాసం కృష్ణ ఏకాదశి సందర్భంగా ఏకాహ భక్తి సంకీర్తన నిర్వహించారు. మంగళవారం ఉదయం 6గంటల నుంచి బుధవారం ఉదయం 6గంటల వరకు భజన బృందాలు శ్రీరామనామ సంకీర్తనలు ప్రారంభించారు. ఏకాహ అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యుడు పాలెంపాటి చిన్నబాబు తెలిపారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు రాములవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంటమణి రామకృష్ణారావు, సూరపనేని చిన్ని, దాయన రామకృష్ణ, పరిమి హరిచరణ్, సూర్యదేవర రంజిత్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగానికి లోబడే చట్టాల రూపకల్పన

కొవ్వూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగానికి లోబడే చట్టాలు రూపొందుతాయని 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జేబీటీఎస్ దేవి అన్నారు. న్యాయ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవాల సందర్భంగా మంగళవారం కొవ్వూరు బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. దేవి మాట్లాడుతూ రాజ్యాంగం అన్ని చట్టాలకు మూలాధారమని అన్నారు.